DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS,
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంచిక 288 100917 స్థాపితము 1925 రిజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

100917 హైద్రాబాద్ 18-9-1958 గురువారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీలు 7 నయాపైసలు 100917

అమెరికాకు చేనేత వస్త్రాల ఎగుమతులు

న్యూఢిల్లీ, సెప్టెం 17: చేనేత వస్త్రాలు, చేతి తయారీ వస్తువులలో టోకు, చిల్లర వ్యాపారంచేసే 29 మంది అమెరికన్ వ్యాపార నిర్వాహకులతోకూడిన ఒక ప్రతినిధివర్గం భారత ప్రభుత్వ ఆహ్వానంపై వచ్చే నెలలో 5 వారాల పర్యటనపై యిక్కడికి వచ్చి బొంబాయి, కలకత్తా, వారణాసి, హైద్రాబాద్, మద్రాసు నగరాలకు వెడుతుంది. ఈప్రతినిధి వర్గంసభ్యులుఆయాసరుకులఎగుమతిసమస్యలనుపరిశీలిస్తారు. ఈసందర్భంలో కరుదర్శించే కేంద్రాలలో చేనేతవస్త్రాలు. చేతితయారీ వస్తువుల ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. వాడకందార్ల అభిరుచులను తెలియ చెప్పడానికి ఒక ప్రత్యేక ప్రవీణుడు యీ ప్రతినిధివర్గంలో వున్నారు.

బ్రెయిలీ పద్ధతిపై అభివృద్ధి: 'చదివే యంత్రం'

వాషింగ్టన్, సెప్టెం 17: బ్రెయిలీ పద్ధతి ప్రకారం ముద్రింపబడిన పుస్తకాలంటేకాక సాధారణంగా ముద్రించబడే ప్రతి పత్రికను, పుస్తకాన్ని కూడా అంధులు చదువ గలగడానికి వీలుగా "చదివే యంత్రం" ఒకటి అమెరికాలో కనుగొనబడింది. ఈ యంత్రంలో వలసిన గ్రంథాన్ని అమర్చితే అది చదువుతూ ఉంటుంది. కాని ఈ యంత్రం అక్షరాలను వలకదు; వాటికి సంకేతాలైన కొన్ని శబ్దాలను కావిస్తుంది ఆ సంకేత శబ్ద పరిభాషద్వారా అంధులు అనేక గ్రంథాలు. పత్రికలు అవగాహన చేసుకొనే తావళాళం ఉంది ప్రస్తుతం ఇటువంటి యంత్రాలు నాల్గయిదు మాత్రమే అందుబాటులో ఉన్నవట.

రెండో ప్రణాళిక ఖర్చు అంచనాల్లో మరో 150 కోట్ల పెరుగుదల

ఎలాగైనా వచ్చే రెండేళ్లలో 140 కోట్లు అదనంగా సాధించాలట

ఇంకా అవసరమయ్యే విదేశీద్రవ్యం ఇంకోట్లు

మొత్తంమీద 350 కోట్ల లోటును పూడ్చవలసి ఉందని ప్లానింగ్ కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 17

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు గత మేలో అంచనా వేసిన రు. 4,500 కోట్లు గాక మరో రు. 150 కోట్లు ఖర్చుగునని ప్లానింగ్ కమిషన్ నేడు ప్రకటించినది. అనగా మొత్తం ప్రణాళికకు రు 4,650 కోట్లు ఖర్చుగును, దీనిలో రు. 4,260 కోట్ల ఆదాయం మాత్రమే అంచనా వేయబడింది.

వచ్చే రెండేళ్లలో మరో రు. 140 కోట్ల ఆదాయాన్ని సేకరించాలి.అందు రు. 60 కోట్లు ఆదనపు పన్నుల ద్వారాను, రు. 50 కోట్లు ఋణాలు, చిన్న మొత్తాల పొదుపు ద్వారాను, రు. 30 కోట్లను ప్రణాళికేతర ఖర్చులలో పొదుపు చేయడంద్వారాను మిగల్చాలని కమిషన్ సూచించినది.

ప్రణాళిక విషయమై పునఃపరిశీలించబడిన అంచనాలు డిప్రకటించబడినవి. 1958 మే తరువాతి పరిణామాలదృష్ట్యా రూపొందించబడిన ఈ అంచనాలలో మొదట అంచనా వేసినట్లు రు. 240 కోట్లనుగాక రు. 350 కోట్లువరకూ ప్రణాళిక ఖర్చులో కోతని పూరించాలని పేర్కొనబడింది.

ఈ కోతని పూరించడానికి విదేశీ మారకాన్ని సంపాదించడానికి ప్రయత్నాలు సాగుతున్నా దేశంలోనే ప్రణాళికా కాలంలోని మిగిలిన కాలానికి అవసరమైన మొత్తం ధనాన్ని సేకరించే ప్రయత్నాలు జరగాలని కమిషన్ పేర్కొన్నది.

మిగిలిన కాలంలో ప్రణాళికకోసం 560 కోట్ల విదేశీ ద్రవ్యం అవసరమౌతుందని తేల్చబడింది

ఈ పరిస్థితిదృష్ట్యా ప్రస్తుతం అనుకున్న స్కీముల్లోంచి కొన్ని తొలగించి వేయవలసి వస్తుందనీ వాటిలో కొన్ని మైనర్ ఇరిగేషన్, గ్రామవైద్యుతీకరణ, రైల్వే ఫ్యాక్టరీల నిర్మాణం, సోషల్ సర్వీసులు మున్నగు వాటికి చెందిన స్కీములు ఉండవచ్చునని తెలుస్తున్నది.

ఖర్చులో పరిశ్రమలు, గనులకు సంబంధించిన వద్దులు పెరిగినవి. సంగత్ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీకి రు 5 కోట్లు, భారీ ఎలక్ట్రికల్ ఫ్యాక్టరీలకు రు. 7 కోట్లు ఖర్చు పెంచబడింది. ఇంతేకాక 8 కోట్లు నూలు జనుము పుట్లులకు ఇతర పరిశ్రమలకు ఋణాలుగా ఇవ్వాల్సివచ్చింది, 7న్నరకోట్లు సాంస్కృతిక వ్యవహారాలు శాస్త్ర వ్యవహారాల మంత్రిత్వశాఖ స్కీములకు, 11 63 కోట్లు బొగ్గుపరిశ్రమలకు వినియోగించాల్సికూడా వచ్చింది.

వచ్చే రెండేళ్లలో ఈ కొరతని పూరించడానికి కేంద్రం, రాష్ట్రాలు ఎంతో ప్రయత్నం చేయవలసి ఉన్నదని కమిషన్ పేర్కొన్నది. రాష్ట్ర ప్రణాళికాంశాల్ని నిలుపుకోడానికి ఆయా రాష్ట్రాలు ప్రయత్నించవలసి ఉన్నదని కమిషన్ పేర్కొన్నది. ప్రస్తుత పన్నులు, ముఖ్యంగా అమ్మకం పన్ను, ఆస్తిపన్ను, అబ్కారీ పన్నులు బకాయాలు లేకుండా సేకరించడం, తళారీ తదితర ఋణాలబకాయాల్ని తిరిగి రాబట్టడం అవసరమని కమిషన్ పేర్కొన్నది.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని కూడా విస్తృత పరచవలసిందిగా ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాల్ని కోరింది.

ప్లానింగ్, ఆర్థికమంత్రుల ఢిల్లీప్రయాణం

హైద్రాబాద్, సెప్టెం 17: ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్‌మంత్రి శ్రీ వి. బి. రాజు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యీవేళ విమానంలో ఢిల్లీ వెళ్ళారు వారు రెండో ప్రణాళికలో రాష్ట్ర పథకాలను గురించి ప్లానింగ్ కమిషన్‌తో 19,20,21 తేదీల్లో చర్చిస్తారు. ప్రస్తుతం ఢిల్లీలోనేఉన్నముఖ్యమంత్రికూడా ఈ చర్చల్లో పాల్గొంటారు. శ్రీ వి బి.రాజు 22 న ముఖ్యమంత్రి, శ్రీ బ్రహ్మానందరెడ్డి 28 న తిరిగి వస్తారు. (ఎ.ఎన్.ఎస్.)

పాకిస్తాన్‌కు మరో కేంద్రమంత్రి

కరాచీ, సెప్టెంబర్ 17

పాకిస్తాన్ కేంద్ర శాసన సభలోని కృషక్ శ్రామిక్ పార్టీనాయకుడుమహిదుల్ హక్ చౌదరి నిన్న సాయంత్రం కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారము చేశారు.

వరంగల్ ట్రెయినింగ్ కాలేజి లెక్చరర్ల నియామకం

ఉస్మానియా విశ్వవిద్యాలయ నిబంధనలకు వ్యతిరేకమని ఎం. ఎడ్. ఉపాధ్యాయుల కన్వెన్షనులో తీర్మానం

సికింద్రాబాదు, సెప్టెంబరు 17

హైద్రాబాదు జిల్లా ఉపాధ్యాయ సంఘ ఆధ్వర్యమున జరిగిన ఎం. ఎడ్ ఉపాధ్యాయుల కన్వెన్షను, యిటీవల వరంగల్ ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాలు, లెక్చరర్ల నియామకములు ఉస్మానియా విశ్వవిద్యాలయ నిబంధనలకు వ్యతిరేకమని ఏకగ్రీవముగ తీర్మానించింది. ఈ సమావేశమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ వి. పి రాఘవాచారి అధ్యక్షత వహించారు ఉస్మానియా విశ్వవిద్యాలయపు నిబంధనల ప్రకారము ట్రెయినింగ్ కాలేజి ఉపన్యాసకుల కనీసపు అర్హత ఎం ఎడ్. అయి యుండగా, యీ విశ్వవిద్యాలయమునకుఅనుబంధముగనుండి విద్యాశాఖచే నడుపబడుచున్న ప్రభుత్వ ట్రెయినింగ్ కాలేజి (వరంగల్లు)లో బి. యెడ్ అర్హతగలవారు నియమించబడ్డారు. ఈ నియామకము ఆంధ్రప్రాంతపు నియమావళిని పురస్కరించి చేయబడింది.

తక్కిన వృత్తి కళాశాలలోవలెనే బి. యెడ్ కాలేజిలో యం యెడ్ అర్హతగలవారిని నియమించి, ప్రస్తుత వరంగల్లు కళాశాల నియామకములను గడ్డుచేయాలనీ వారి స్థానే ప్రభుత్వ వ్యయముతో, అనుభవము, సమర్థత లాధారముగ శిక్షణబడసిన ఎం. ఎడ్ ఉపాధ్యాయులను నియమించాలనీ తీర్మానంలో పేర్కొనబడింది. వరంగల్లు కళాశాలలో ఎం ఏ, బి. యెడ్, కాలేజి ఆఫ్ ఎజ్యుకేషన్, హైదరాబాదులో బి ఏ., ఎం. యెడ్ నియామకములు రెండు భిన్న ప్రమాణములుగ ఉన్నవని ఆశ్చర్యమును ప్రకటిస్తూ, విద్యాశాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయపు నియమములను లక్ష్యపెట్టి యీ నియామకములు జరిగితే యీ నివర్సిటీ నుండి ప్రభుత్వకళాశాల (వరంగల్లు)ను తొలగించాలని సూచించబడింది. ఆంధ్రప్రాంతపు నియమములను ఉస్మానియా యూనివర్సిటీ నియమములకు ప్రతికూలముగ ప్రవేశ పెట్టుటవలన తెలంగాణాలోని యం యెడ్ టీచర్లకు జరిగినహానినిగుర్తించాలని విద్యాశాఖను యీ కన్వెన్షను హెచ్చరించింది. మరో తీర్మానములో యం యెడ్. ఉపాధ్యాయులకు ప్రత్యేక స్కేలు నిర్ణయించాలనీ ట్రెయినింగ్ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేటు రీట్రెయినింగ్ కళాశాలలో యం యెడ్. ఉపాధ్యాయులనే నియమించాలనీ, బి. యెడ్. ఉపాధ్యాయవిద్యార్థుల ప్రాక్టికల్ పని పర్యవేక్షణ యం. యెడ్. ఉపాధ్యాయులే చేయవలెననీ, రిసెర్చ్ వొకేషనల్ గయిడెన్స్‌విద్యా కార్యకలాపములయందు యం యెడ్. యోగ్యత అవసరమనీ ట్రెయినింగ్ సబ్జక్టుల సిలబసు నిర్మాణమునందు, పరీక్షలయందు యం. యెడ్.ఉపాధ్యాయులకు తగు ప్రాముఖ్యమివ్వవలెననీ ఖైరతాబాదు వరంగలు శిక్షణా కేంద్రములందు ట్రెయినింగ్ రిసెర్చ్ జరుగవలెననీ, పూర్వపు ప్రభుత్వంచే పోస్టు గ్రాడ్యుయేటు ట్రెయినింగ్ కేంద్రముగ ఆమోదింపబడ్డ భిక్నూరు ట్రెయినింగ్ కేంద్రమును తెలంగాణా ప్రాంతపు రీట్రెయినింగ్ కాలేజిగా యెన్నుకొనవలెననీ పేర్కొనబడినది ఇంకొక తీర్మానములో ప్రస్తుతము యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఎజ్యుకేషనులో శిక్షణపొందుతున్న యం.యెడ్ విద్యార్థులకు 'స్టడీలీవ్' విద్యాశాఖ ఆమోదించి, వారికి ట్యూషన్ ఫీ

అక్టో॥ నాల్గోవారంలో తెలంగాణ మహాసభ ద్వితీయ సమావేశం

హైద్రాబాద్, సెప్టెం 17

ఎ-ఐ-సి-సి సమావేశం హైద్రాబాద్‌లో జరగడానికి ముందు అక్టోబర్ 4వ వారంలో తెలంగాణ ద్వితీయ మహాసభ యిక్కడ జరుగుతుందని తెలుస్తున్నది.

త్వరలో ఏర్పాటు చేయబడనున్న ఆహ్వాన సంఘం చాలపెద్ద ఎత్తునజరిగే ఈ మహాసభకు కార్యక్రమాన్ని రూపొందిస్తుంది. వివిధ రంగాల ప్రతినిధులుకూడ తెలిగేట్లతోబాటు మహాసభలో పాల్గొంటారని ఆశించబడుతున్నది పెద్ద మనుష్యుల ఒప్పందం అమలు, తెలంగాణ ప్రజల అభ్యర్థనల దృష్ట్యా తెలంగాణ వారిని ఎదుర్కొంటున్న సమస్యల్ని మహాసభ సమీక్షిస్తుంది తెలంగాణ ప్రజలకు సంబంధించిన సమస్యల్ని ఎ ఐ సి. సి.కి తెలియజేసే పద్ధతులుకూడ పరిశీలించబడును

కాంగ్రెస్ కార్యదర్శి పేరు శాకత్‌మల్ మాత్రమే

న్యూఢిల్లీ, సెప్టెం 17

తనకుముందు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శ్రీమన్నారాయణ తన పేరులోని "అగర్వాల్"ను తొలగించివేసినట్లే నూతన ప్రధాన కార్యదర్శి శ్రీ శాకత్‌మల్ జైన్ తన పేరులోని "జైన్"ను తొలగించుకొన్నారు.

కాళ్లు చేతులు విరచికట్టి పొగాకు దోపిడి

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

ఏలూరు తాలూకా ఖండవల్లి గ్రామంలో ఒక పొగాకు వ్యాపారస్తుని కాళ్ళు చేతులు విరిచికట్టి కన్నులకు గుడ్డ కట్టి దోచుకొని వెళ్ళిన ఉదంతం ఒకటి ఇక్కడికి తెలియవచ్చినది. దోపిడి గాండ్రు రు. 8 వేల విలువగల పొగాకుమ తీసుకొని వెళ్ళారు.

11 వ తేదీరాత్రి దాదాపు అరడజను మంది తుపాకి ఇంట్లో ప్రవేశించి పై అగాయిత్యాన్ని చేశారట. పోలీసులు ఈ కేసునుగూర్చి దర్యాప్తు చేస్తున్నారు

పాఠ్య గ్రంథాల్లో క్రొత్తగా పొదుపు ఉద్యమంపై పాఠం

6 నుండి 8 తరగతులవరకు చేర్పు

హైద్రాబాద్, సెప్టెం 17

రాష్ట్రంలోని పాఠశాలల్లో 6 నుండి 8 తరగతులవరకు సోషల్ స్టడీస్ (సివిక్స్) పాఠ్యగ్రంథాలందు జాతీయ పొదుపు ఉద్యమ పథకాన్ని గురించి ఒక పాఠం చేర్చబడగలదు.

చిన్నతనంనుండి పొదుపు పట్ల దృష్టిని సారించే వీలు విద్యార్థులకు కల్పించడానికి యీ పాఠ్యభాగం ఉద్దేశించబడింది.

వరంగల్ జిల్లాలో కలరా ఉద్ధృతం తగ్గుదల

మొత్తంమీద 920 మందికి సోకి 492 మంది మరణించారట

వరంగల్లు, సెప్టెంబర్ 17

వరంగల్ జిల్లాలో కలరా ఉద్ధృతం గత ఆరురోజులుగా తగ్గినదని గత మూడురోజులనుండి వరంగల్ జిల్లాలో కలరాగల గ్రామాలలో పర్యటించి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజారోగ్యశాఖ డైరక్టర్ డాక్టర్ సి. ఆర్. నాయుడు మొన్న సాయంత్రం హన్మకొండ రహదారి బంగ్లాలో ఒక ఇంటర్ వ్యూలో పేర్కొన్నారు.

అక్కడక్కడ(కొన్నిగ్రామాలలో) కలరా సమసిపోయి తిరిగి తలెత్తింది. దానిని అదుపులో పెట్టటానికి 88 మంది హెల్తు ఇన్సుపెక్టర్లు యిద్దరు డాక్టర్లు హైద్రాబాద్‌నుండి ప్రత్యేక డ్యూటీమీద వచ్చినారు. వీరేకాక యీజిల్లాలో హెల్తు సిబ్బంది యీ వ్యాధి నివారణకుగాను ఎనిమిది కేంద్రాలుగా ఏర్పాటుఅయి పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ముఖ్యంగా నల్లగొండ,వరంగల్ జిల్లాలలో కలరావ్యాధి బాగా వ్యాపించింది. కాని నల్లగొండ జిల్లాలో ఒక మాసంనుండి కలరా ఉన్నట్లులేదు. వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ వరంగల్ తాలూకాలలో యీవ్యాధి చాలా ఉద్ధృతంగాఉన్నా గత ఆరు రోజులనుండి ఏవిధమైన కేసులులేవు" అని డా॥ సి.ఆర్.నాయుడుఅన్నారు.

"ఈవారం మొదటివరకు అందిన గత వారందినాల సమాచారం ప్రకారం వరంగల్ జిల్లాలో 75గ్రామాలలో కలరా 257 మందికి సోకి అందు 128 మంది మరణించారు".

ప్రజారోగ్య శాఖను పటిష్టం చేయుటకు-ప్రజారోగ్య సౌకర్యాలమెంపొందించుటకు ఒక (ట్రైనింగ్) నర్సింగ్ శిక్షణ కేంద్రము హెల్తు విజిటర్లకుగాను తెరవబడనున్నట్లు ఆయన తెలిపిడి చేశారు ప్రస్తుతం హైదరాబాదులోని నర్సింగ్ ట్రైనింగ్ స్కూల్ విద్యార్థుల సంఖ్య 60 మంది 90 వరకు పెంచనున్నట్లు కూడా తెల్పినారు.

ఒక "ఫెరిపెరల్" క్లినిక్కు మ విశాఖపట్టణం నర్సింగ్ స్కూలులో తెరచుటకు కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదట.

ఇంకా ఆరుక్రొత్త శిక్ష సంరక్షణ కేంద్రాలను తెలంగాణ ప్రాంతంలో తెరచుటకు ప్రభుత్వం పూనుకొన్నదనీ 89 ఫామిలీ ప్లానింగ్ క్లినిక్కులు రాష్ట్రంలోమొత్తంమీద ఏర్పాటుచేయుటకు నిర్ణయించబడిందనీ యివి భారత ప్రభుత్వ నిధియంతో ఏర్పరచబడుతాయనీ డా॥ సి. ఆర్. నాయుడు అన్నారు.

గ్రామాలలో ఉండే మంత్రసానులకు శిక్షణ కేంద్రం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కూడా తెల్పినారు.

డాక్టర్ నాయుడు డా॥ గయాసోద్దీన్ (ప్రాంతీయ ఆరోగ్య శాఖ అసిస్టెంటు డైరెక్టర్) డా॥ కృపాదానమ్ (పి. సి. జి. శాఖ) డా॥ సంఘీ, (జిల్లా ఆరోగ్య శాఖాధికారి) పట్టణ పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. కొన్ని కలరా ప్రాంతాలకు వెళ్ళి పరామర్శించారు. అయిసొలేషన్ వార్డు తనిఖీ చేసినారు. మరిగొండ గ్రామంవెళ్లి అచ్చటి ప్రజలతో పారిశుద్ధ్యం గురించి మాట్లాడినారురు.

ఖమ్మం జిల్లా గ్రామాలలో కూడా వారు పర్యటించినట్లు తెల్పినారు.

మొత్తం గత నెలదినాలుగాకలరా 920 మందికి సోకి 492 మంది చనిపోయినారని తెల్పబడింది.

వరంగల్ పురపాలక సంఘం ఆరోగ్యశాఖాధికారి సరిగా పనిచేయుట లేదనికూడా కొంతమంది ప్రజాప్రతినిధులు వారి దృష్టికితేగా వారు విచారిస్తామని వాగ్దానంచేశారు. (స్వ వి)

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణలు చరిత్రాత్మకమైనవి కావాలి

దేశానికవి ఆదర్శప్రాయంగా ఉండాలని ఆచార్య వినోబా భావే అభిప్రాయం

హైద్రాబాదు, సెప్టెంబర్ 17

భూదానోద్యమానికి ఆంధ్రప్రదేశ్ జన్మస్థానం కాబట్టి ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణలు యావద్దేశానికీ ఆదర్శవంతంగా చారిత్రక ప్రాధాన్యంకలవిగా ఉండాలని ఆచార్య వినోబాభావే రాష్ట్రసర్వోదయ సమితి కన్వీనర్ శ్రీ ఉమ్మెత్తల కేశవరావుకు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ ప్రధాన విషయంమీద ప్రజాభిప్రాయాన్ని జాగ్రత్తగా గమనించవలసిన ఆవశ్యకత ఉన్నట్లు కూడా ఆయన ప్రస్తావించారు.

రాష్ట్ర సర్వోదయ సమితి నిర్వహించిన భూసంస్కరణలగోష్ఠిలో యీ సమాచారాన్ని శ్రీఉమ్మెత్తల కేశవరావు వెల్లడించారు.

ఈగోష్ఠిలో పాల్గొంటూ కాంగ్రెస్ కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీల ప్రతిపాదులందరూ రాష్ట్ర భూసంస్కరణల బిల్లులోని అంశాలనువిమర్శిస్తూతమకాభిప్రాయం వెల్లడించారు. తెలంగాణలో నిర్దిష్టమైన రు. 8600 ఆదాయంవచ్చే భూమి గరిష్టపరిమితిని మార్చుకుండా ఆంధ్రప్రాంతానికి విస్తరింపజేయాలని అందరూ కోరారు.

ఈగోష్ఠిలో మాజీమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చట్టాన్ని ఆంధ్రప్రాంతానికి వర్తింపజేయవలసిందేననీ,వ్యవసాయోత్పత్తికి చక్కని ధర ఏర్పాటుచేయాలనీ,వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు నిర్ధారించాలనీకోరారు. వ్యక్తిగత ఆదాయాలపై కాకుండా వ్యవసాయాలపై సీలింగ్ విధించినందుకాయన విమర్శించారు. మాజీమంత్రిశ్రీగోపాలరావు ఎక్బోటే ప్రసంగిస్తూ ఏదోకారణం చూపి భూస్వాములు పెద్ద పెద్ద భూఖండాలను తమ ఆధీనంలో ఉంచుకోగల వీలు ప్రస్తుతభూసంస్కరణల్లో ఉందనీ సీలింగ్ యాజమ్యానం-కంవ్యక్తిగత నేద్యం ఆధారంగా నిర్ణయింపబడాలనీ అన్నారు. డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండాలక్ష్మణ్ ఆంధ్రప్రాంతంలోనివారు ఎక్కువ ప్రగతిశీలమైన చట్టానికి అంగీకారం తెల్పుతున్నట్లు లేరన్నారు తెలంగాణాలో రు 8600 ఆదాయం సీలింగ్‌కు వాతావరణం అనుకూలపడుతున్న స్థితిలో దాన్ని మార్చడం కూడదనీ అసీలింగ్ ఆంధ్రకు విస్తరింపజేయాలనీ పార్టీలాలో చీలికుఅతీతంగా జాతీయ దృక్పథంతో భూసంస్కరణలను నిర్ణయించాలనీ డిప్యూటీ స్పీకర్ అన్నారు.

శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి (కమ్యూ-ఎం ఎల్.ఏ) తెలంగాణా చట్టాన్ని ఆంధ్రకు అనువర్తింపజేయాలనీ పండ్లకోటలను, సమర్థవంతంగా నిర్వహింపబడుతున్న సేద్య భూములను చట్టంనుండి మినహాయించాలనీ కోరారు.

శ్రీ ఎన్. రఘువీరరావు (సోప) ఐదుగురుగల కుటుంబం ఎటువంటి యంత్రాలు,కూలీలు లేకుండా సేద్యం చేసుకోగలంత మేరకు మూడురెట్లు గరిష్టపరిమితిగా ఉంచాలని సూచించారు,

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య [స్వ-ఎం.ఎల్.ఏ] తెలంగాణచట్టాన్ని ఆంధ్రకు విస్తరింపచేయడంమీద సర్వులూ ఐక్యభావాన్ని ప్రదర్శించాలని అన్నారు శ్రీశాంతినారాయణరావు [స్వ-ఎం.ఎల్.ఏ] గైరహాజరీ సేద్యం తొలగింపబడనిదే సరైన భూసంస్కరణ సాధ్యంకాదనీ ప్రస్తుతబిల్లు తిరోగామి సూచనగా ఉందనీ అభిప్రాయం వెల్లడించారు.

[యు.పి.ఐ]

ఢిల్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ ఓటమి

స్వతంత్ర అభ్యర్థి ఎన్నిక

న్యూఢిల్లీ, సెప్టెం 17

ఢిల్లీ నియోజక వర్గంనుండి రాజ్యసభకు ఉప ఎన్నికలో మిర్జా అహ్మద్ అలి (స్వతంత్ర) ఎన్నికైనాడు. కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థి మౌలానా అహ్మద్ ఆయిద్ ఓడిపోయినాడు మిర్జా అహ్మద్ అలిని కమ్యూనిస్టులు జనసంఘం ఇతర ప్రతిపక్షాలు బలపరచినవి. బేగం నిద్దీఖా కిద్వాయి మరణం వల్ల ఈ స్థానం ఏర్పడిఉండెను.

ఐక్ ఇండియాను సందర్శించగలడా?

న్యూయార్క్, సెప్టెం 17

యునైటెడ్ స్టేట్సు అధ్యక్షులు ఐసెన్‌హోవర్ 1959లో భారతదేశాన్ని సందర్శించ దలుస్తున్నారని అక్కడినుండి పాకిస్తాన్ మరియు ఫిలిప్పైన్స్‌కు వెళ్ళగలర్నని "యు ఎస్ న్యూస్ అండ్ వర్లురిపోర్టు"ప్రాస్తున్నది

కర్నూలుజిల్లా గ్రామంలో యిరువర్గాల కొట్లాట

ఒకనికి గాయాలు

హైద్రాబాదు, సెప్టెం 17

కర్నూలుజిల్లా నంద్యాలతాలూకా వాల్గుడ్ గ్రామంలో శత్రువర్గాల సభ్యులమధ్య సెప్టెంబర్ 11వ తేదిన జరిగిన కొట్లాటలో ఒక వ్యక్తి గాయపడినాడు. గ్రామంలో రెండు రోడ్ల నిర్మాణం జరిగిన సందర్భంలో ఆకౌంట్లు చూపడంలో ఈ కొట్లాట జరిగింది.

ఇక్కడకు చేరిన వార్త ప్రకారం ఆ రెండు రోడ్ల నిర్మాణం విషయమై సరైన ఆకౌంట్లు చూపబడలేదనే ఆరోపణ చేరగానే జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ గ్రామానికి వెళ్ళినప్పుడు గ్రామ చావిడిలో కొందరు కాంగ్రెసు సానుభూతి పరులతోబాటు సుమారు 200 మంది ఆయనతో ఈ విషయాన్ని చర్చిస్తుండగా తీవ్ర వాదోపవాదాలు చెలరేగినవనీ, ఆ తరువాత జరిగిన కొట్లాటలో ఎస్. వెంకటన్న అనే కమ్యూనిస్టు కార్యకర్త గాయపడినాడనీ తెలుస్తున్నది. ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదు. (యు. పి- ఐ)

న్యూఢిల్లీ, సెప్టెం 17

తన భర్తను హత్యచేసిన నేరంపై ఢిల్లీ కంటోన్మెంటులోని సబ్-డివిడిషనల్ మేజిస్ట్రేటు శ్రీమతి నిర్మలా కార్‌ను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

ఆమె భర్త సుందర్ సింగ్ ఆబ్బుపడి సెప్టెంబర్ 11వ తేదీ రాత్రి చనిపోయాడు. శవపరీక్షలో విష ప్రయోగం జరిగినట్లు తేలింది. (పాచ్-టి)

6½ వేల అడుగుల ఎత్తున నెర్తాంగ్ వద్ద ప్రధాని నెహ్రూ మకాం

భూటాను యాత్రలో నేడు టిబెటులో ప్రవేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

ప్రధాని నెహ్రూ తన భూటాన్ ప్రయాణం సందర్భంగా యీ రాత్రి నెర్తాంగ్ చేరుకొని అక్కడ 14000 అడుగుల ఎత్తునగల కొండలమీద రాత్రికి మకాం చేశారని తాజాగా అందిన వార్తవల్ల తెలిసింది.

రేపు ఉదయం బయలుదేరి ఆయన సిక్కిం, భూటాన్లమధ్యనఉన్న టిబెట్ ప్రాంతంలోకి అడుగిడుతారు. గాంగ్‌టక్‌నుండి (6600 అడుగుల ఎత్తు) నెర్తాంగ్ (14000 అడుగుల ఎత్తు)కు గల కొండ దారిని బాగుచేసి జీపులు పోవడానికి అనువుగా మార్చడానికి 8 సంవత్సరాలు పట్టింది. ఈ జీపు మార్గానికి నేడు ప్రధాని నెహ్రూయే ప్రారంభోత్సవం జరిపారు.

ప్రభుత్వం తమకీవిధంగా యిచ్చిన ప్రోత్సాహం తాము తమ భాషను అభివృద్ధి చేసుకోడానికీ, రాష్ట్రంలో మెజార్టీప్రజలభాష అయిన తెలుగును నేర్చుకోడానికి దోహదం చేయగలదని ఆయనన్నారు.

ఒక కార్మికుని మృతి

నిన్న ప్రధాని నెహ్రూ రాంగోప్ నుండి గాంగ్‌టక్ చేరవ ప్రయాణంలో కొండ భాగం విరిగిపడి ఒక కార్మికుడు నేటిఉదయం గాయాలతోఆసుపత్రిలో చనిపోయాడు నెహ్రూ ఆ ప్రాంతాన్ని దాటి పోయిన 15 నిముషాలలో యీ సంఘటన జరిగింది. ఇక్కడ వర్షాలవల్ల చెట్లు చేమలు కొండరాళ్ళు దారి కడ్డంగా ఉన్నందున నెహ్రూతో వంద గజాలు కాలినడకన ప్రయాణం చేశారు

భూటాన్ మహారాజా ఆహ్వానంపై నాలుగు రోజులపాటు భూటాన్‌ను పర్యటించడానికి ప్రధాని నెహ్రూ నిన్న యిక్కడ బయలుదేరి వెళ్ళారు. నెహ్రూవెంట వారికూతురు ఇందిరా గాంధి ముగ్గురు అధికారులుకలరు.

ప్రధాని నెహ్రూ బృందం నిన్న సిక్కిం-ఇండియా సరిహద్దులో నిరాంగోప్ పట్టణంచేరి అక్కడినుండి నిలిగురి ద్వారా హిమాలయాలను ఎక్కడం ప్రారంభించారని గాంగ్‌టక్ నుండి వార్త అందింది.

రాంగోప్‌కుగల 63 మైళ్లరోడ్డు చుట్టూకొండలు, చెట్లు నిండిఉన్నవి.

ఉరూభాషపట్ల ప్రభుత్వ వైఖరి

ముస్లింల సంస్థ హర్షం

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

ఉర్దూ అభివృద్ధికి కృషి చేస్తున్న అంజుమాన్ తరఫ ఉర్దూసంస్థ ఉర్దూభాష విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆహ్వానించినది.

లైఫ్ ఇన్స్యూరెన్సుకార్పొరేషన్ ఆఫ్ ఇండియా

యూనిట్: హైద్రాబాద్ కోఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటి, హైద్రాబాద్ (ద)

మా పాలసీహోల్డర్లు, ఏజంట్లు మరియు అభిమానులకు మా బ్రాంచ్. ఓ. యూనిట్ హైద్రాబాదు కోఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటి ప్రస్తుతము డివిజనల్ ఆఫీసు లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బషీర్‌బాగ్, హైద్రాబాద్ ఆవరణలోగల దానిని 1958 సెప్టెంబర్ 15 వ తేదీనుండి "ఆంధ్ర ఇన్స్యూరెన్సు బిల్డింగ్స్" (ఫోన్ నెం. 6258) 156, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదుకు మార్చబడినదని ఇందు మూలమున తెలియజేయుచున్నాము. పాలసీహోల్డర్లు, ఏజంట్లు పంపు డబ్బు మరియు ఉత్తర ప్రత్యుత్తరములు ఇక ముందునుంచి యూనిట్ మాతన అడ్రసుకు పంపించగలరని కోరుచున్నాము.

పాలసీ హోల్డర్ల సౌకర్యమునకుగాను యీ యూనిట్ యొక్క సమూళ్ళ శాఖను పైనుదాహరించిన తేదీ అనగా 1958 సెప్టెంబరున ఇంటిగ్రేటెడ్ బ్రాంచి ఆఫీసు, ఆఫ్ ది లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మూసాబిల్డింగ్, తిలక్‌రోడ్, హైద్రాబాదునందు ప్రారంభించబడినది. ప్రస్తుత సమూళ్ళ యేర్పాట్లకు దిగువ హైద్రాబాదు, సికింద్రాబాదు బ్యాంకులలో అదనముగా తెరువబడును.

1. హైద్రాబాద్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్. బ్రాంచి ఆఫీసు : ఆర్మ్ మెట్, హైద్రాబాద్.
2. స్టేట్ బ్యాంక్

మట్టిచెట్టు క్రింద బాబు

తయారుచేసే వస్తువులన్నీ అతి త్వరగా అమ్ముడైపోతున్నాయి. మంచి నగిషీ పనితనానికి కూడా ముఖ్యంగా ఉండవలసినది తుది మెరుగు అని అతడికి తెలుసు. తన లోహపు వస్తువుల తుది మెరుగులకు కార్బొరండమ్ యూనివర్సల్‌వారి గరుకు కాగితములను ఉపయోగిస్తున్నాడతడు.

కార్బొరండమ్ యూనివర్సల్
గరుకు కాగితములు

ఫ్లింటు (ఇసుక), గార్నెట్, ఎమరీ, ఎలాక్సైటు, సిలికాన్ కార్బైడ్, రోల్సు, బెల్టులు, డిస్కులు, రీమ్ స్టాకులు— కాగితాలలో, గుడ్డలలో, రెండు వైపుల వాటిలో వగైరా.

Ajax

ఈ గుర్తులే గరుకుకాగితముల విశిష్టతను తెలియజేస్తాయి

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు: "స్వస్తిక్ హౌస్", 108, ఆర్మీనియన్ స్ట్రీట్, పెరిఫోను: 2941 (6 లైనులు) కార్యాలయం తిరువత్తియూరు, మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్లు:—
మద్రాస్, పాండిశేరి, ఆంధ్రప్రదేశ్, కేరళ మరియు మైసూరు రాష్ట్రములకు:
మెసర్స్: ఆర్. సుబ్బరామన్ & కంపెని. (ప్రయివేట్) లిమిటెడ్ 11/12, సెకండ్ లైన్ బీచ్ మద్రాస్-1.
141, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-(ద)

ప్రెసిడెంట్
ఫౌన్‌టెన్ పెన్



విశ్వావసు సంవత్సర భాద్రపద మాసము
తారీఖు 11-9 [illegible] 3-41
ఉ. వ. 5-31 [illegible] 10-21 [illegible]
(శాలివాహన శకము: 1880-81)
1958 [illegible] 15 నెలవారీపత్రిక

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 18
గురువారము

గ్రామాలు

"గ్రామాలలో పోట్లాటలు లేకుండా చేయడమే మన కర్తవ్యము. ఇందుకు గ్రామదానమే ఏకైక మార్గము. గ్రామంలో ఏర్పడిన జగడములను గ్రామపెద్దలే పరిష్కరించాలి. అందుకు కోర్టులు ప్లీడరులుఅవసరంలేకుండా పోవాలి. నేడుప్లీడర్లమూలమున అవినీతి, అబద్ధము ప్రబలంగా వృద్ధిపొందుతున్నాయి".

— వినోబా

సంస్కృత భాషా ప్రచారము

కొంత కాలమునుండి దేశములో సంస్కృత భాషాప్రచారానికి ప్రశంసనీయమైన కృషి జరుగుచుండుట ముదావహమైనసంగతి భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, వయోజన వోటింగ్‌పద్ధతి ప్రజాస్వామ్యము కేంద్రములోను, రాష్ట్రాలలోను అమలు జరిగినపిమ్మట దేశభాషల ప్రాధాన్యత పరిపాలనయందును, విద్యాబోధనయందును మిక్కిలి అతిశయించినది. దేశభాషల అభివృద్ధికి ప్రధానప్రాతిపదిక సంస్కృతభాషా ప్రచారమని చెప్పుటలో ఎటువంటి ఆక్షేపణ యుండజాలదు. భారతదేశ ఐక్యతకు సంస్కృతభాష మూలాధారమని నిస్సందేహముగా చెప్పవచ్చును. కావున దేశభాషలను ఆధునిక అవసరాలకు అనుగుణముగా అభివృద్ధిచేయుట కొరకు ప్రాచీనభారతీయ విజ్ఞానమును సంపూర్ణముగా ఆకళించుకొని, ఆధునిక విజ్ఞానముతో సమన్వయించుట కొరకును, దేశఐక్యతను పెంపొందించుట కొరకును, సంస్కృతభాషాప్రచారము అత్యంత ఆవశ్యకమైనది.

రాష్ట్రపతి రాజేంద్రబాబు సంస్కృతభాషాప్రియులు. కేంద్రప్రభుత్వము మనదేశములో సంస్కృతభాషాప్రచారానికి చక్కని దోహదముగా వించుచున్నది. ఈ యవకాశమును పురస్కరించుకొని, రాష్ట్రప్రభుత్వాలు మరియు ఉదారులైనసంపన్నులు సంస్కృతభాషా వ్యాప్తి కొరకు పురోగమించుట అవసరమై యున్నది. పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వము మరియు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సంస్కృత భాషపట్ల ఆదరము కలిగి యుండుట గమనించదగిన విశేషము.

కేంద్రప్రభుత్వము ఇటీవలనే ఉజ్జయినీనగరమున ఒక సంస్కృత విశ్వవిద్యాలయమును స్థాపించినది రాష్ట్రపతి ప్రతిసంవత్సరము సంస్కృత భాషలో పారంగతులైన పండితులకు, పారితోషికముల నిచ్చుటకు నిశ్చయించినారు. ఈ నెలలక్రింద రాష్ట్రపతి హైద్రాబాదు నగరమునకు విచ్చేసినప్పుడు, కీర్తిశేషులైన మహారాజా కిషన్‌ప్రసాదు గారి వంశీయులు నగరానికి సమీపమునగల అలుపాల పట్టణమునందు సంస్కృత విశ్వవిద్యాలయముకొరకు బహూకరించిన భవనాలకు ప్రవేశ ఉత్సవము గావించియుండిరి.

హైద్రాబాదు నగరములోని సంస్కృత భాషా ప్రచార కౌన్సిల్‌వారు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధప్రాంతాల యందు సంస్కృత పాఠశాలలను నెలకొల్పి యీ మార్గమున చేయుచున్న కృషి అభినందించదగియున్నది. ఈ మధ్య యీ సంస్కృత కౌన్సిల్‌వారు రాష్ట్రములోని వివిధప్రాంతాలయందు విశ్వవిద్యాలయపు పరీక్షలకు విద్యార్థులను తయారుచేయు పాఠశాలలను నెలకొల్పుచు చక్కనికృషిగావించుచున్నారు ఇటీవలనే మహబూబ్‌నగరం జిల్లాలోని రంగారెడ్డిగూడెములో ఇటువంటి పాఠశాల యొకటి స్థాపితమైనది. ఈ పాఠశాలలు చాలమట్టుకు దేవస్థానాలలో నెలకొల్పబడుట హర్షింపదగినవిషయము. హైద్రాబాదులోని సీతారాంబాగు సంస్కృత పాఠశాల, యాదగిరిలోని సంస్కృత పాఠశాల, వేములవాడలోని సంస్కృతపాఠశాల మొదలైనవి యీ శ్రేణికిచేరినవి. ఈ విధముగా యీ పాఠశాలలను ప్రోత్సహించుచు, సంస్కృత భాషాప్రచారానికి కృషిగావించుచున్న సంస్కృత కౌన్సిల్‌ను మరియు కౌన్సిల్ ముఖ్యకార్యకర్తలను అభినందించుచున్నాము.

భారతదేశము యొక్క ప్రాచీన విజ్ఞానమంతయును సంస్కృత భాషలో నిక్షిప్తమై యున్నది. విదేశ పరిపాలనలో గడచిన రెండుశతాబ్దాల యందు మనము యీ విజ్ఞానమును మరచిపోయి అంధకారములోనుండుట జరిగినది. తిరిగి యీనాడు ఆ విజ్ఞానమును సంపూర్ణముగా అవగాహన గావించుకొని పరిశోధనారంగమున ముందడుగు వేయవలసియున్నది. ప్రస్తుతము వ్యాప్తినొందుచున్న సంస్కృత పాఠశాలలశ్రేణి ఇందుకు ఉపయుక్తముకాగలదని విశ్వసించుచున్నాము.

వనపర్తిలోసాంకేతిక పాఠశాల

వనపర్తిలోఒకప్రయివేటుపాలిటెక్నిక్ సంస్థను నెలకొల్ప వలెనని అఖిలభారతసాంకేతికవిద్యా సంస్థ నిర్ణయించినది. తమప్రాంతమున సాంకేతిక విద్యాసౌకర్యాలు తగినంతగా లేనటువంటి తెలంగాణప్రజలకు, యీ వార్త అత్యంత సంతోషము కలిగించుచున్నది వనపర్తిలోని యీ సాంకేతిక పాఠశాలకు.(పాలిటెక్నిక్) రాజా రామేశ్వరరావు గారుస్థలమును,నిధులను బహూకరించినారు. రాజారామేశ్వరరావుగారు ఇంతకుపూర్వము మహబూబ్‌నగరములోని పాలిటెక్నిక్ సంస్థకు తమ భవనమును మరియు స్థలమును ఉచితముగా బహూకరించి యుండిరి. ఈ విధముగా తెలంగాణములో సాంకేతిక విద్యా వ్యాప్తికి మరియు రెండు పాలిటెక్నిక్ సంస్థల స్థాపనకు శ్రీ రాజా రామేశ్వరరావు గారి ఔదార్యము ప్రోత్సాహకారణమగుట హర్షప్రదమైన విషయము. యువకులు, విద్యార్థికులు, ఉదారులు, దేశాభివృద్ధిని కాంక్షించు సజ్జనులైన రామేశ్వరరావుగారి యీఔదార్యము, ఇతర శ్రీమంతులకు మార్గదర్శకమగుచున్నది. తెలంగాణములో ఇతోధికముగా సాంకేతికవిద్యా సౌకర్యాలు వ్యాప్తినొందుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తగిన చర్యలు తీసికొనవలెనని కోరుచున్నాము.

భక్తి రసంతో తెలుగు నేలను పునీతం చేసిన కవి పోతన

తెనుగు పూదోటకు భాగవతమే సిసలైన సౌరభమని శ్రీ దివాకర్ల

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

పోతన భక్తకవి. వ్యాసభాగవతాన్ని ఆంధ్రీకరించడం ద్వారా తెలుగు ప్రజల ధన్యాత్ముల చేశాడని బాల సరస్వతీ ఆంధ్ర భాషానిలయములో జరిగిన సాహిత్య సభయందు శ్రీ దివాకర్ల వేంకటావధాని పోతనను గూర్చి వర్ణిస్తూంచారు.

"పోతన తెలంగాణాలోని వరంగల్ ప్రాంతానికి చెందినవాడైనా అతను సర్వాంధ్రానికి చెందిన పుణ్యమూర్తి. వేదములను కల్పవృక్షంనుండి వ్యాసుడు అందించిన భాగవత ఫలం శ్రీ శుకుని ముఖంగా వచ్చినది. ఇంకేకవి దీనిని ఇంత మధురరసభరితంగా ఆంధ్రీకరింపగలిగేవాడు కాదేమో? లలిత శబ్దాలంకారంతో రసానికి భంగం లేకుండా పోతన కవిత్వం కొనసాగినది" అని అన్నారు వీరు.

శ్రీ వేంకటేశ్వరశర్మ ప్రార్థనతో ప్రారంభమైన ఈ సభకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు.

గ్రంథాలయ గౌరవ కార్యదర్శి కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి తొలుత గ్రంథాలయ చరితను సంక్షిప్తంగా వివరించారు. 1928 లో ఇది స్థాపితమైనదని శ్రీ నాగులపల్లి కోదండ రామారావుగారు దీని స్థాపకులని పెక్కుమంది కార్యకర్తలు నాటినుండి నేటివరకు దీన్ని నిర్వహించుతూ వచ్చారని పేర్కొన్నారు. ఇది చక్కని పఠన మందిరంగా పాఠకులకు సేవ చేస్తున్నదని పోలీస్ చర్యతర్వాత కొంత కాలం మందస్థితి ఈ గ్రంథాలయ చరిత్రలో ఏర్పడినదని వినాయక చవితితో ప్రారంభింప బడిన సాహిత్య కార్యక్రమాలు ఈ గ్రంథాలయం విశేష ప్రాచుర్యాన్ని పొందడానికి అభివృద్ధికి దోహదకారి కాగలవని ఆశించారు.

తర్వాత శ్రీ వేంకటావధాని తమ ప్రసంగంలో వినాయక చవితినాడు భాగవతంలోని శమంతకోపాఖ్యానం వినడం ఆచారమని దాని కర్త అయిన పోతరాజునుగూర్చి ఈ కార్యక్రమం ఏర్పరచడం ఎంతో సమయోచితంగా ఉన్నదన్నారు. "భాగవతం తెలుగు దేశంలోని ప్రతి ఇంటింటా వెలసినది. దీనిని బట్టే గ్రంథ ప్రాశస్త్యాన్ని కవి పొందిన ప్రజాదరణను గ్రహింపవచ్చును. కవులు కామితాలకోసం తమ కావ్యాల వివిధ రాజులకు అంకిత మివ్వగా పోతన స్వార్థరహితంగా మోక్షం కొరకు దీనిని రచించి భగవంతునికి అంకిత మిచ్చాడు. సంస్కృతమనే పుష్పగుచ్ఛానికి తెలుగు నెత్తావి అయితే కవిత్రయం పవనము వంటివారు, వీరి భారతంకన్నా భాగవతమే సిసలైన సౌరభం అని చెప్పవచ్చును. భారతం ప్రౌఢమైన రచన; భాగవతమోసరళము సుబోధకము, ఇది ప్రతి సామాన్యునికి అర్థమవుతుంది, కవులలోకూడా త్రిగుణాలు కలకవులున్నారు పోతన సత్వగుణ ప్రధానమైన కవి, ఇతను సాధారణ ప్రజుల సన్నిహితుడు. జీవితంలో కష్ట సుఖాలను అనుభవించి ప్రజాసామాన్యపు సానుభూతులను చూరగొన్న కర్షక కవి." అని వర్ణించారు. ఇంకా ఇలా పేర్కొన్నారు:-

భాగవతాన్ని తెనిగించడం సామాన్యమైన పనికాదు. సంస్కృత భాగవతం మహా ప్రౌఢము, భారత రామాయణాలు అలాకాదు. అష్టాదశ పురాణాలు పంచమ వేదమనదగు భారతాన్ని వ్రాసిన వ్యాసునికి చిత్తశాంతి కలుగలేదు. నారదునిసలహాపై విష్ణుగాథలతో కూడిన భాగవతాన్ని వ్రాసి చిత్తశాంతిని పొందాడు. తెలుగు తొలి కావ్యాలన్నీ ఆంధ్రీకృతాలు తిక్కన నన్నయల భారత అనువాదకథ ప్రధానంగా కొనసాగితే పోతన భాగవత అనువాదం భావ ప్రధానమైనది. శ్రీనాథుని రచనలో పదగుంఫన ఎక్కువగా కాన్పిస్తుంది. పోతనకు భగవద్భక్తి అపారం కావున ఈతని భాగవతం సంస్కృత భాగవతం కన్నా రెండింతలు పెరిగినది. భాగవతంలోని తత్వ వేదాంత విషయాల సుబోధకంగా వ్రాశారు. పోతన భక్తిభావం ఈ అనువాదంలో ప్రవహిస్తూ కాన్పిస్తుంటుంది. ఈ ఉద్గ్రంథంలో విష్ణువుయొక్క ఏకవింశతి అవతారాలు వర్ణింపబడినాయి భాగవతంలో ఏమున్నదో? భక్తులను ఆపదల నుండి రక్షించినగాథలు ఇందు వర్ణితాలు. కర్మజ్ఞాన భక్తి మార్గాలలో సర్వులకు అనుసరణీయమైనది అందు బాటులో ఉండునది భక్తి మార్గమే. ఇదే భాగవతంపై ప్రజలకుగల మక్కువకు కారణం భారతంలో కర్మమార్గం వర్ణితము, భగవద్గీతలో కృష్ణుడు అర్జునునికి కర్మయోగాన్ని బోధించాడు. భాగవత రచనయోకేనెలా సాగింది. భక్తి మార్గాలు ప్రధానంగా మూడు: వాత్సల్య భక్తి, మధుర భక్తి సఖ్య భక్తి అని. భాగవత దశమస్కంధంలో వర్ణితమైన గోపికల భక్తిగూర్చి శృంగార రసాన్ని గూర్చి కొన్ని విమర్శలు కలవు, ధర్మార్థ కామమోక్షాలని కామ్యాలునాల్గు. మోక్షంగూడా ఒక రకమైన కామ్యమే. గోపికల కామ్యం శారీరకమైనదికాదు. భక్తి సంబంధమైన విరహాన్ని అనుభవించారు గోపికలు. నిష్కామమైన భక్తి కావాలి. ఆంధ్రభాష మాధుర్యం పోతన శైలిలో కాన్పిస్తుంది. భాగవతంలో పదముల కూర్పు పొందిక శ్రవణానంద కరంగా భావానందంగా కొనసాగినది." శ్రీ రామానుజరావు గారు అధ్యక్ష ప్రసంగంలో కీర్తిశేషులు ఎన్. కె. రావుగారు ఆంధ్ర విద్యాలయం సీతారాంబాగ్ సంస్కృత పాఠశాల బాల సరస్వతి గ్రంథాలయానికై తమ సర్వస్వాన్ని అర్పించారని, వారి దృష్టిలో ఎప్పుడూ ఈ మూడు సంస్థలే ఉండేవని ఈ గ్రంథాలయ రజతోత్సవానికై కార్యకర్తలు కృషిచేయాలని సలహాఇచ్చారు.

పోతనను గూర్చి అతను దరిద్రుడు కాడని శ్రమించి జీవన భాగ్యాన్ని అనుభవించిన వాడని అతను భాగవతాన్ని మక్కికి మక్కి పదానువాదాన్ని చేయలేదని అన్నారు. భాగవత రచనలో విబుధ జనులవల్ల విన్నంత కన్నంత అని పెక్కు విషయాలు జోడించి ఇంకా రమ్యంగా చేశారని శ్రీరామ భక్తుడయిన పోతన రామాయణాన్ని ఆంధ్రీకరిస్తే ఇంకా బాగుండేదని ఆనాటికి రామాయణం ఆంధ్రీకరింప బడలేదని అభిప్రాయపడినారు. శ్రీ రామ చరిత్రను వ్రాసిన పోతన రామాయణాన్ని ఆంధ్రీకరించక పోవడంలో కారణం మనకు తెలియదు ఆ అదృష్టం ఆంధ్రభాషకు అబ్బలేదని కావ్యాలలో శృంగార సౌందర్య వర్ణనలు వానికి మెరుగు పెట్టుతాయేకాని వానిని దోషంగా పరిగణించుటకు వీలు లేదన్నారు. త్యాగయ్య అన్నట్లు ఎవరూ కామిగా నిది మోక్షగామి కాలేదన్నారు భాగవతంలోని వివిధ ఘట్టాలలోగల శృంగార రస వర్ణనల ప్రస్తావించారు.

అనంతరం గౌరవ కార్యదర్శి అధ్యక్షునికి ఉపన్యాసకునికి ఇతరులకు కృతజ్ఞతల అందచేస్తూ గ్రంథాలయాన్ని పెక్కు సంవత్సరాలుగా అన్ని ఒడుదొడుకులనుండి విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీ అనంత రామ శర్మగారి నిస్వార్థ సేవకు ధన్యవాదాల అర్పించారు. గ్రంథాలయ అభివృద్ధికి రజతోత్సవానికి జరుపుటకు ఈ ప్రాంత యువకులు ముందుకు వచ్చి తోడ్పడాలని కోరారు. (స్వ వి.)

.....

కానిస్టేబిల్ అరెస్టు

గుర్గాన్, సెప్టెం 17

ఫరీదాబాద్‌కు చెందిన ఒక శాంతిక అవివాహిత స్త్రీ మరణం సందర్భంలో ఒక కానిస్టేబిల్‌ను సి. ఐ. డి. ఉద్యోగులు నేడు అరెస్టుచేశారు.

ఆ కానిస్టేబిల్ ఆ బాలికతో అక్రమ సంబంధాన్ని కల్గి ఉన్నాడనీ, గర్భంరాగా, విష ఫలితాల్ని నివారించే ఉద్దేశంతో ఆమెకు విషం యిచ్చాడనీ ఆరోపించబడింది.

.....

నాగార్జునసాగర్ పనివారిసమ్మె సంకల్పం

హైద్రాబాద్, సెప్టెం 17

వైద్యసహాయం, మంచినీటి సరఫరా, అధిక జీతాల విషయమై తమ అభ్యర్థనల్ని ఆమోదించకుంటే సెప్టెంబరు 30వ తేదీనుండి సమ్మె చేయాలని నాగార్జున సాగర్ ప్రాజక్టు పనివారల సంఘం కంట్రాక్టరుకు నోటీసు యిచ్చింది.

సమితి కొత్తఅధ్యక్షుని భవిష్యత్తు ఆయనకే తెలియదు

సెప్టెం 24 న ప్రస్తుత లెబనాన్ ప్రభుత్వంరద్దయితే మళ్ళీ విదేశాంగ మంత్రి అవుతారా? చార్లస్ మాలిక్ వివరణ

న్యూయార్క్, సెప్టెం 17

కొత్తగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడుగా ఎన్నికయిన చార్లస్ విలేఖరులతో ముచ్చటిస్తూ తాను ప్రపంచానికి సేవచేయడానికి తనజీవితాన్ని అంకితం చేస్తానన్నారు. లెబనీస్ విదేశాంగమంత్రి అయిన శ్రీ మాలిక్ తాను తనదేశం, ప్రాంతం లేనే అభిమానాలకులతీతంగా వ్యవహరించగలనన్నారు.

తన ప్రత్యర్థిఅయిన సూడాన్ ప్రతినిధికంటే 14 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన శ్రీ మాలిక్ సెప్టెంబర్ 24వ తేదీన ప్రస్తుత లెబనాన్ ప్రభుత్వం రద్దయిపోయిన తరువాత తన భవిష్యత్తు ఎలా ఉంటుందో తాను చెప్పలేనన్నారు. తాను ఆ తరువాత కూడ విదేశాంగ మంత్రిగా ఉండేదీ లేనిదీ కూడ తెలియదన్నారు.

గత నెలలో జరిగిన అసాధారణ సమావేశంలోవలె ఈ సమావేశంలో కూడ అరబ్ దేశాలు ఐక్యంగా ఉండగలవనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. అక్టోబర్ 1వతేదీన అరబ్ లీగ్ మధ్యపాశ్చాత్య ప్రశ్నల్ని పరిశీలిస్తుందని ఆయనన్నారు.

నిన్న ఐక్యరాజ్యసమితి 30వ సర్వసభ్య సమావేశం ప్రారంభంకాగానే అహ్మద్ మహగూబ్ (సూడాన్)పై చార్లస్ మాలిక్ విజయాన్ని సాధించారు.

ఎన్నిక జరిగే ముందు మూడో అభ్యర్థి జిరిజోసెక్ (జెకోస్లావేకియా) ఉపసంహరించుకొంటూ కమ్యూనిస్టు కూటమి 9 ప్రతినిధి వర్గాలూ మహగూబ్‌ను బలపర్చగలవని ప్రకటించారు. మొత్తం 81 ప్రతినిధి వర్గాలు పోలింగ్‌లో పాల్గొన్నవి.

మాలిక్‌కు 45 ఓట్లు రాగా మహగూబ్‌కు 31 ఓట్లు వచ్చినవి.

శ్రీ మాలిక్ అధ్యక్షుడుగా ఎన్నికయిన తర్వాత అధ్యక్షపదవిని స్వీకరిస్తూ మహగూబ్‌ను అభినందించారు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను బలపరిచారు.

ఆ తర్వాత వివిధ కమిటీలు ఎన్నుకోబడినవి. ముఖ్యమైన రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడుగా రఫాల్ ఉర్కిహా సాల్వడార్ ఎన్నుకోబడినారు.

ఐదో కమిటీ (బడ్జెట్, పరిపాలన) అధ్యక్షుడుగా సిలోన్‌కుచెందిన సర్ క్లాడె కొరియా ఎన్నుకోబడినారు. నెదర్లాండ్స్ అతనిని ప్రతిపాదించగా ఇండియా బలపర్చింది.

ఈ క్రింది 18 దేశాల ప్రతినిధుల్ని ఉపాధ్యక్షులుగా జనరల్ అసెంబ్లీ ఎన్నుకొన్నది. అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, రష్యా, జాతీయ చైనా, ఈక్వెడార్, పాకిస్తాన్, ఉరుగ్వే,ఆస్ట్రేలియా, ఇండోనీషియా, నేపాల్, జెకోస్లావేకియా, నెదర్లాండ్స్.

అమెరికాకు 78, ఈక్వెడార్ 77, బ్రిటన్ 76, ఫ్రాన్సు 75, పాకిస్తాన్ 78, ఉరుగ్వే 78, రష్యా 71, ఆస్ట్రేలియా 71, ఇండోనీషియా 71, నేపాల్ 65, జెకోస్లావేకియా 57, నెదర్లాండ్స్ 57, జాతీయ చైనా 56 ఓట్లను కలిగిఉన్నవి.

అసెంబ్లీ సర్వ సభ్యసమావేశం మంగళవారం మధ్యాహ్నం న్యూయార్క్‌లో అంతమయింది. అనగా భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు జామున 1-27 గంటలకు ముగిసింది.

రేపు గురువారంవాడు అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు అమెరికా, రష్యా, జపాన్, బ్రజీల్, పనామా ప్రతినిధులు మాట్లాడతారు.

ప్రజాచైనాను సమితిలో చేర్చుకోవాలనే భారతదేశ ప్రతిపాదనపై చక్కనిచర్చ జరగవచ్చు.

పరిశ్రమలలోని కార్మికుల భద్రత

ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ల పరిశీలన: 5 రోజుల సమావేశాల ముగింపు

హైద్రాబాద్, సెప్టెం 17

దేశమంతటినుండీ వచ్చిన ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్‌పెక్టర్ల 12వ వార్షిక మహాసభ ఐదు రోజుల సమావేశాలు 4 న సమాప్తమయినవి పరిశ్రమలలోని కార్మికుల భద్రతసమస్యలు ముఖ్యంగా పరిశీలించబడినవి.

భారత ప్రభుత్వ ఫ్యాక్టరీల ప్రధాన సలహాదారుడు శ్రీ ఎస్. ఎస్. మంకేకర్ అధ్యక్షత వహించారు.

పరిశ్రమలలోని పవర్ లైనులలో గల లోపాల దృష్ట్యా యిటీవల చాలా ప్రమాదాలు జరిగినందున ఎలక్ట్రిసిటీ నియమాలను రూపొందించే నిమిత్తం ఒక ఉపసంఘం నియమించబడింది. అందు ఆంధ్రప్రదేశ్ బొంబాయి, ఢిల్లీల ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్‌పెక్టర్లు, ఢిల్లీలోని ఫ్యాక్టరీల డిప్యూటీ ప్రధాన సలహాదారుడు సభ్యులుగా ఉంటారు.

ప్రభుత్వ ఫ్యాక్టరీలలోని మెడికల్ ఆఫీసర్లు సివిల్ సర్జన్లుగా గుర్తించబడుతారు.

పారిశ్రామిక వేత్తలు దిగుమతి చేసుకొనే యంత్రాల రక్షణ విషయమై ఎక్కువ ప్రచారం అవసరమని సమావేశంలో భావించబడింది.

పెద్ద పారిశ్రామిక సంస్థలలో మనుష్యులు, యంత్రాల రక్షణ నిమిత్తం సాంకేతిక ఉద్యోగుల్ని నియమించాలని సమావేశం భావించినది. రాష్ట్రాలు ఈ ప్రశ్నను పరిశీలించి అట్టి నియామకాలకు అవసరమైన నియమాల్ని రూపొందించాలని నిర్ణయించబడింది.

వివిధ పరిశ్రమలలో కార్మిక సౌకర్యాలకు తగు ఏర్పాట్లు చేయాలని కూడ సమావేశం భావించినది.

(యు. పి. ఐ.)

.....

తెన్నేరులో ఆసుపత్రి భవన నిర్మాణం

డా॥ చలపతిరావు ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెం 17

ఆంధ్ర ప్రజాపార్టీ అదనపు కార్యదర్శి విజయవాడ మునిసిపాలిటీమాజీ అధ్యక్షుడు డా॥ టి. వి. ఎస్ చలపతిరావు విజయవాడ తాలూకా తెన్నేరులో శ్రీ గోగినేని పెదవెంకటేశ్వరరావు స్మారక గ్రామీణ ఆసుపత్రి భవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు.

ఇటీవల చనిపోయిన మైకా వ్యాపారి కుమారుడు శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఈ ఆసుపత్రి తెరవబడింది. గోగినేని సోదరులు భవన నిర్మాణానికి రు. 10,000 యిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 5000 లను మంజూరి చేసింది ఆ గ్రామప్రజలు మరికొంత విరాళంఇచ్చి అందమైన భవనాన్ని నిర్మించాలని దీక్ష వహించారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు శ్రీ వెంకటేశ్వరరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. "విశాలాంధ్ర" పత్రికా సంపాదకుడు శ్రీ కాటగడ్డ రాజగోపాలరావు ఈ విషయమై శ్రద్ధ తీసుకొన్న వారినందరినీ అభినందించారు.

——

ఆంధ్రప్రదేశ్ రజకసంఘం

సికింద్రాబాద్, సెప్టెం 17

ఆంధ్రప్రదేశ్ రజకసంఘ అధ్యక్షుడుగా శ్రీ చల్లా నరసింహులు తిరిగి ఎన్నుకోబడినారు శ్రీ ఆర్. మైరయ్య ఉపాధ్యక్షుడుగా, జి. పి. వెంకయ్య కార్యదర్శిగా, లక్ష్మయ్య సంయుక్త కార్యదర్శిగా, శ్రీ ఎల్. బాలయ్య కోశాధిపతిగా ఎన్నుకోబడినారు. 8 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

.....

బొగ్గులకుంట శ్రీ జనార్దన్ హరిజన్ సంస్థచే గణేశ్ ఉత్సవం

హైద్రాబాద్, సెప్టెం 17

శ్రీ జనార్దన హరిజన్ (బొగ్గులకుంట) వారు వినోబా మైదాన్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ ఉత్సవాన్ని ఇరిగేషన్ మంత్రి శ్రీ జె.వి. నర్సింగరావు ప్రారంభించారు. శ్రీ వాసుదేవ నాయిక్, ఎం. ఎల్. ఏ. అధ్యక్షత వహించారు.

ఈ ప్రాంత వాసులు ఐక్యతతో మెలగాలనీ, గత విభేదాల్ని విస్మరించాలనీ మంత్రి ఉద్బోధించారు. శ్రీ ఎం. నర్సింహులు వందన సమర్పణం చేశారు. తరువాత వినోద కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

దివాన్‌దేవిడివద్ద గొప్ప వేలం

1958 సెప్టెంబర్ 21 తేదీ ఆదివారం ఉ॥ 10-00 గం॥

పెద్దమొత్తములోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాష్ట్రర్లు, ఐరన్ యాంగిల్స్, తలుపులు, కిటికీలు, ఇనుప దూలములు, గిర్డర్లు, 20 అడుగుల పొడవుగల 4 ఇనుప టెరాసెస్, వందల టింక్ షీట్లు మరియు అనేకములైన గృహనిర్మాణపు వస్తువులు ఫర్నీచర్, క్రాకరీ గృహాలంకరణ వస్తువులు, డ్యూరీలు, పంఖాలు, సైకిళ్ళు, ఉపయోగించబడిన డీల్‌వుడ్, స్క్రాప్స్ టన్నులలో మరియు ఫ్యాషన్స్ డ్రెస్సర్స్ షాప్‌నుండి స్త్రీ, పురుషుల దుస్తులు (ఎవరి హక్కులేనివి). అనేక రకముల ఉపయోగాత్మకమైన వస్తువులు వేలమునకు సిద్ధముగా నున్నవి.

1958 సెప్టెంబర్ 20 తేదీ శనివారం తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనర్స్, ఫోన్ నెం. 5111.

టెండరు నోటీసు

సి. టి. వుడ్ స్లీపర్ల సప్లయి

12,000 సి. టి. వుడ్. స్లీపర్ల సప్లయికొరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు వివరములు నిబంధనల దిగువవారినుండి రు. 1/- మనియార్డరు పోస్టల్ ఆర్డర్ లేక నగదుద్వారా చెల్లించిన పొందవచ్చును, టెండర్లు మా నిబంధనలు, పరతుల ప్రకారము రు. 2000/- డిపాజిట్‌తో 1958 సెప్టెంబరు 30 వ తేదీ లోపు అందజేయవలెను.

ఆబిడ్ రోడ్
హైద్రాబాద్-దక్కన్
(ఆంధ్ర ప్రదేశ్)

పర్చేజి ఆఫీసర్,
ది నిజాం సుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్.

టెండరు నోటీసు

పోచెంపల్లి చేనేత సహకారసంఘం, గృహనిర్మాణశాఖ.

పోచెంపల్లి, నల్లగొండ జిల్లా.

(1) చేనేత పనివారికై 100 ఇండ్లు రు. 3,54,000 ఖర్చుతో పోచెంపల్లివద్ద కట్టబడును

(2) పని త్వరగా జరుగుటకై, దీనిని నాలుగు భాగములుగాచేసి ఒక్కొక్క భాగమునకు 25 ఇండ్లు ఖరీదు రు. 88500/- చొప్పున కంట్రాక్టర్లకు యివ్వబడును.

(3) ఈ పనికి పి. డబ్ల్యు. డి. లోకల్ ఫండు A. B. C. కంట్రాక్టర్లే టెండరు చేయవలెను.

(4) పైన పేర్కొనబడిన పనులకై సీలువేయబడిన టెండర్లు, ప్రతి భాగమునకు వేరుగా కోరబడినవి.

(5) టెండర్లు 27-9-58 సా॥ 3 గంటలవరకు స్వీకరింపబడును.

(6) ఒక్కొక్క భాగమునకు టెండరు షెడ్యూలు ఫారములు, టెండరు నిబంధనలు సంఘం ఆఫీసులో రు॥ 10-25 లకు 20-9-58 మొదలు 25-9-58 వరకు దొరకును.

(7) ఈ పనికి సంబంధించిన ప్లాన్లు, ఎస్టిమేట్లు, తక్కిన వివరములు సంఘం ఆఫీసులో, ఆఫీసు పనిచేయు వేళలలో చూచుకొనవచ్చును.

(8) టెండర్లు 27-9-58 సా॥ సాయంత్రం 4 గంటలకు సంఘం ఆఫీసులో హాజరైవున్న కంట్రాక్టర్ల సమక్షంలో కార్యదర్శిచే తెరువబడును.

క॥ పెంటయ్య
కార్యదర్శి.



దగ్గు, జలుబు, జ్వరములారా!

ఋతువు మారుటవల్ల ఈ వ్యాధులు ఉధృతముగా వ్యాపించును భయము కలదు వీటినుండి కాపాడు కొనుటకు ప్రథమ చికిత్సగా ఉపయోగించండి. లేని యెడల కొద్దివ్యాధిహే అపాయములకుగజేయును యునాని మందు "జిందా తిలిస్మాత్" యీ వ్యాధులను త్వరలో నివారించి మీ ఆరోగ్యమును అభివృద్ధి చేయుటలో అసమానమైన ఔషధము.



"జిందాతిలిస్మాత్" కొద్దిచుక్కలతోనే అన్ని వ్యాధులను నివారించును.

ZINDA TILISMATH

HYDERABAD DECCAN

మెండరు నోటీసు

న్యూ షక్కర్‌నగర్ ఫ్యాక్టరీవద్ద మెండరు నిబంధనలలో వివరింపబడిన ప్రకారము చక్కెర సంచులు నింపుట, కుట్టుట మున్నగు పనుల నిర్వహించుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పూర్తి సమాచారము మరియు టెండరు నిబంధనలు సెట్టుకు రు. 1/- మణియార్డరు, పోస్టల్ ఆర్డర్ లేక నగదు చెల్లించేయెడల దిగువవారి నుండి పొందవచ్చును. సీల్డు టెండర్లు మా నిబంధనలు మరతుల ప్రకారము కోరబడిన డిపాజిట్ రు. 1000/— లతో 25-9-1958 సా॥ 3-0 గం॥ లోపు అందునట్లు పంపవలెను.

పర్చేజి డిపార్టుమెంట్.

నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

ఆబిద్‌రోడ్ హైద్రాబాద్- (దక్కన్).

ప్రకటన

15-9-58

కేంద్ర సహకారబ్యాంకు లిమిటెడ్ భువనగిరి నం॥ (2151) యొక్క సమస్త సభ్యులకు తెలియపరచడం యేమనగా ది. 30-9-1958 మంగళ వారం పగలు (2) గంటలకు 1958 సంవత్సరమునకు సంబంధించిన మహాసభ బ్యాంకు ఆవరణలో జరుపబడుచున్నది. అందులో వార్షిక కార్యనివేదిక సమర్పించబడును మరియు 1958–59 సం॥ కై కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకొనబడును.

ఎన్నికల గురించియు మరియు యితర అమూల్య ప్రతిపాదనలు పంపించ నుద్దేశించు సభ్యులకు విజ్ఞప్తి చేయునది మనగా ది 20-9-1958 శనివారము సాయంత్రం గం॥ (5) వరకు మొత్తం ప్రతిపాదనలు కార్యదర్శివద్దకు పంపించగలరు గడువు దాటినట్లయితే ప్రతిపాదనలు అంగీకరించబడవు. పంపు ప్రతిపాదనలు యితర సభ్యులతో బలపరచి యుండవలెను. నియమావళి ప్రకారము వచ్చిన ప్రతిపాదనలు ఎజండాలో చేర్చి మహాసభ జరుపు తేదికి వారంరోజుల ముందు తెలుపబడును.

ఇట్లు

కార్యవర్గమువారి పక్షమున

కె. పురుషోత్తమరెడ్డి

గౌ॥ (కార్యదర్శి)

మీకు తెలుసా?

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

1. ఉద్యోగుల ప్రభుత్వ భీమా శాసనం నిబంధనలు విద్యుచ్ఛక్తి పనిచేస్తూగన మందీ అంతకుమించిన కార్మికులు 20ల ఫ్యాక్టరీలన్నింటికీ వర్తిస్తాయి. నెలకు 4.0 రూపాయలకు తక్కువ వేతనాలుగల కార్మికులకూ గుమాస్తా సిబ్బందికీ యివి వర్తిస్తాయి.

2 పారిశ్రామిక కార్మికులకు వైద్య సౌకర్యాలను కల్పించే ఆరోగ్య భీమా పథకం మొట్టమొదట ఢిల్లీ, కాన్పూర్లలో 1952 ఫిబ్రవరిలో అమలు జరిపారు. సుమారు 1,30,000 మంది కార్మికులు అప్పట్లో ఈ పథకం కింద భీమా చేశారు అప్పటినుంచి ఈ పథకాన్ని దేశంలోని వివిధ ప్రాంతాలకు వర్తింపజేశారు. సుమారు 18,00,000 మంది కార్మికులు యిప్పటికి భీమా చేశారు.

3. ద్వితీయ ప్రణాళికా కాలంలో 1500 మంది ఫ్యాక్టరీ కార్మికులు గల ప్రతి పారిశ్రామిక కేంద్రానికి యీ పథకాన్ని విస్తరింపచేయాలని తలపెట్టారు. తద్వారా 22,00,000 మంది ఉద్యోగులకు ఈ భీమా ప్రయోజనాలు చేకూరగలవు.

4. ఈ పథకం కింద భీమా చేసిన ఉద్యోగుల కుటుంబాలకు వైద్య సౌకర్యాలనుకూడ పైగడువులో విస్తరింపచేయాలని కూడ తలపెట్టడం జరిగింది. ఈ కృషికి అంకురార్పణ ముందు మైసూరురాష్ట్రంలో జరిగింది. త్వరలో యితర రాష్ట్రాలన్నీ మైసూరు రాష్ట్రాన్ని అనుసరించగలవు.

5. పెచ్చుమంది కార్మికులకు' వారి కుటుంబాలకు ఈ పథకాన్ని విస్తరింప చేయడంతోపాటు ఈ పథకం కింద వైద్యసౌకర్యాలను కూడ బాగు పరచడానికి కృషి సాగుతున్నది

6. భీమాదారులలోని క్షయ వ్యాధి పీడితులకు యిచ్చే నగదు సౌకర్యాలు యిప్పటికే పెంపొందించారు ఫ్యాక్టరీలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, యితరత్రానుభీమాదారులువికలాంగులైన సందర్భాలలో కృత్రిమ అవయవాలనుఅమర్చడానికి ఏర్పాటువున్నది. వైద్య సహాయ ప్రమాణాలు కూడ అభివృద్ధి చేశారు. లోగడ వైద్య సహాయం రోగులకు బయట చికిత్స చేయడం, ఇళ్లకు వెళ్ళి చూచిరావడముతో ఆగిపోయేది ఇప్పుడు ఆస్పత్రిలలో వారిని చేర్చుకొనడమే గాక ప్రవీణుల వద్ద చికిత్స పొందే అవకాశాలుకల్పించారు.

7. భీమాదారులకు ప్రత్యేక ఆసుపత్రులు ప్రస్తుతం మద్రాసు, బెంగుళూరులలో వున్నాయి. బొంబాయి, కలకత్తా, కాన్పూరు, బెంగుళూరు, మద్రాసులలో కొత్త ఆసుపత్రులను నెలకొల్పడానికి పరిశీలికలు సిద్ధము చేస్తున్నారు. కొత్త ఆస్పత్రుల నిర్మాణానికి 5.75 కోట్ల రూపాయలు వ్యయం కాగలవు ఈ పథకం కింద వివిధ పారిశ్రామిక కేంద్రాలలోను డిస్పెన్సరీలను నెలకొల్పడానికి మరో 5 25 రూపాయలను వెచ్చించగలరు.

ఆంధ్ర బాలానంద సంఘం సికింద్రాబాద్ శాఖ

సికింద్రాబాద్, సెప్టెం 17

ఆంధ్ర బాలానంద సంఘం సికింద్రాబాద్ శాఖ కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం ఒక శాశ్వాలిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని పూర్ణా పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్ వారి కార్యాలయంలో జరిగిన సికింద్రాబాద్ పుర జనుల సమావేశములో తీర్మానించబడింది. భారీ ఎత్తున సభ్యత్వ కార్యక్రమం సాగించడానికి కూడా నిర్ణయించ బడింది. సికింద్రాబాద్ బాలానంద శాఖ కార్యదర్శిని శ్రీమతి ఎ. కె. ఛాయాదేవి (పూర్ణా పిక్చర్స్ కార్యాలయంపై అంతస్తులో) నుండిగాని లేదా శ్రీ ఆర్. సి. ఎం. గుప్త (45, బన్సీలాల్ పేట) నుండిగాని సభ్యత్వ ఫారాలు పొందవచ్చు

ఆంధ్ర బాలానంద శాఖకు కార్యవర్గంగా శ్రీ మతులు ఎ. కె. ఛాయాదేవి (కార్యదర్శిని), కె. లక్ష్మీచారి, రుక్మిణి, ఆర్. ఇందిరాదేవి, కె. సావిత్రి, బి వనజ, ఎ సరళ, భాగ్యలక్ష్మి, సుగుణ, టి. రాజాబాయ్, ఆర్. సి ఎం. గుప్త ఎన్నికయ్యారు.

మరో 25 మంది సభ్యులుగల సలహాసంఘం ఏర్పాటు చేయబడింది. ఇందులో శ్రీయుతులు దండు పెంటయ్య, బి. విగురుమూర్తి (ఎం. ఎల్. ఏ.), బెల్లె జగదీశ్వరయ్య, ఎ రంగపాండు, జూలూరి పీరేశలింగం, అనంత బుచ్చన్న, ఎం. ఆనందం (ఎం ఎల్.సి), ఎ. నారాయణస్వామి (మేయర్), కె. వెంకటేశం, శ్రీమతులు డా॥ కృష్ణాబాయి గుప్త డా॥ కృష్ణకుమారి, డా॥ సుమిత్రా మాధవ రెడ్డి, ఇందిరా నాయుడు, టి. లక్ష్మీకాంతమ్మ (ఎం.ఎల్ ఏ.) సీతా ఆనందం మున్నగువారున్నారు.

—..

భారత ఉన్నతి పాఠశాల గోషాకట్టులో హిందీ దినోత్సవం

హైద్రాబాద్, సెప్టెం 17

భారత ఉన్నతి పాఠశాల (గోషాకట్టు) భవనంలో 14 సెప్టెంబరు 1958 రోజున పాఠశాల అధ్యక్షుడగు శ్రీ ఎం చంద్రశేఖర్‌గారి అధ్యక్షతన హిందీ దినోత్సవం జరుపబడింది 1949 సెప్టెంబరు 14 రోజున భారతీయ రాజ్యాంగములో హిందీని రాష్ట్రీ భాషగా ఎన్నుకొన్నారు. "ఈ రోజు నుంచి మన మందరము హిందీని ప్రతి ముఖ్యమయిన పనులలో ఉపయోగించు కోవాలి." అని ప్రతిజ్ఞ చేశారు. ఇందులో శ్రీ హెచ్. నర్సింగ్ రావు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కృష్ణసింహశాస్త్రి "పారస్" శ్రీ డి. నర్సింహాచార్యులు "పరిచి" శ్రీ ఎ. గోపాల్ రావుగార్లు ఉపన్యసించారు.

తర్వాత సాహిత్య సమితి సంచాలకుడగు శ్రీ రాజేశ్వర్ రావుగారు కొందరు మహాపురుషుల సందేశాలు చదివిరి కార్యదర్శి పి. దశరథ్ కుమార్ గారి ధన్యవాదములతో ఈ ఉత్సవం ముగిసింది.

లేఖావళి

చార్మినార్ దుస్థితి

ఆర్యా!

మన ఆంధ్రప్రదేశ్ రాజధానికి విచ్చేయు ప్రతివ్యక్తియు చూడవలసిన స్థలములెన్నో గలవు కట్టడములలో ముఖ్యమైనదినియు, పూర్వ ముస్లిం రాజుల గొప్పతనమును చాటునదియు నగు కట్టడము చార్మినార్. మనహైదరాబాదు పట్టణ చరిత్ర పుస్తకములో చార్మినార్ నిర్మాణముగురించి సువర్ణాక్షరములతో లిఖింపబడి యున్నది!

భారత దేశములోని ఉన్నత కట్టడములలో ఒకటియగు ఈ చార్మినార్ మన ఆంధ్ర రాజధానికి శిరోభూషణముగా ఎంచబడుచున్నది. ఈ కట్టడము తనను చూచిన ప్రతి ఆంధ్రునికి అలనాటి ముస్లింరాజుల విషాదగాథను అగుపడజేసి అతని కన్నులనుండి నేడు కన్నీటి బిందువులను రాల్పింపజాలును. భారతదేశమునకు వచ్చిన ప్రతి విదేశీయుడు ఈకట్టడమును దర్శించిగాని సంతృప్తిపడడు. ఇది మన ఆంధ్ర ప్రదేశ రాష్ట్రమునకు గౌరవమును దక్కించినది.

ఇటువంటి మన ముస్లిం రాజుల పూర్వవైభవత్యమునుచాటు ఈమహోన్నత కట్టడమునకు నేడుపట్టిన దుస్థితిని తలచుకుంటేఆకట్టడముపై గౌరవభావం కలిగియున్న ప్రతి పౌరుడు సవిచారమనస్కుడగుటతప్పదు. పట్టణ మధ్యమున కట్టబడి, నలుదిక్కుల వ్యాపించిన పట్టణమునకు కేంద్రమై అత్యున్నత శిఖరముల (మినారుల) నాల్గింటిని గలిగియున్న ఈకట్టడముపై మన నగర పౌరులలో చాలమందికి గౌరవభావం లేదనుటలో ప్రస్తుత పరిస్థితుల నర్థము చేసికొన్నట్లయితే సందేహించ నవసరములేదు.

ఇటువంటి చార్మినారుకు గర్భంగా ఊహింపదగిన హౌజును ప్రభుత్వం వారు నామరూపాలులేకుండా పెరికివేశారు. కట్టడానికి అందం తెస్తున్న అవాజును పడగొట్టించుటచే, నొసటకుంకుంబొట్టులేనిముత్తైదువలె దాని ఆకర్షణలో కొరత ఏర్పడింది! పూర్వ కట్టడాలను కూలద్రోయడమే కాని నూతన కట్టడములను నిర్మించబూనడం ప్రభుత్వానికి పనికాదా?

ఇంకోవిషయం! ఇంతకుక్రితం చార్మినార్ కట్టడానికి నలువైపుల నాలుగు గడియారములు అమర్చబడియుండెను. అందరికీ ఎంతోదూరము నుండి సమయాన్ని సూచించగలిగి, ప్రజలకెంతో ఉపయోగకరంగా ఉండెడివి సక్రమంగా సమయాన్ని చూపగలిగే వాటికి ఏమిముప్పు వాటిల్లినదో గాని ఈరోజుల్లో అవి సక్రమంగా సమయాన్ని సూచించడం అటుంచి అసలు నడవడమే లేదు. అవికూడా సమ్మెను సాగిస్తున్నవా? అనిపిస్తుంది పట్టణ కేంద్రంలోగల ఈకట్టడం గడియారములే ఈవిధంగా ఉంటే ఎవరికైనా ఎంతో కష్టంగా వుంటుందని వేరే చెప్ప నవసరంలేదు.

కావున ప్రభుత్వాన్ని కోరడమేమిటంటే గడియారములు సక్రమముగా నడచుచున్నదీ లేనిదీ పరీక్షించి బాగు చేయుటకై ఒక ఇంజినీరును నియమించినచో చాల బాగుండును. కట్టడము వారోహించినవారు ఆ గడియారపు యంత్రములను ముట్టకుండ గట్టి యత్నము చేయవలెను

ఇకముందుకూడ కట్టడములు మొదలగు పూర్వచిహ్నములను కూలగొట్టించుట ఆపివేయవలెనని నా మనవి!

మిగిలియున్న చిహ్నములనైనా ప్రజలు తమ కన్నులతో చూచుకొనే అవకాశం గలుగజేయగలరని నా యొక్క మరియు అసంఖ్యాకులైన ఆంధ్రపౌరుల ఆశయము.

ఇట్లు

డి. నరసింహదాస్

హైద్రాబాద్—2

పంచదార ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

1958 ఆగస్టు 31 వ తేదీ వరకూ, ప్రస్తుత పంట కాలంలో 19 69 లక్షల టన్నుల పంచదార భారతదేశములో ఉత్పత్తి అయింది. 17.04 లక్షలటన్నుల పంచదార బట్వాడా అయింది. గత సంవత్సరం యిదే కాలములో. 20 21 లక్షలటన్నుల పంచదారఉత్పత్తి కాగా 18 లక్షల టన్నులుబట్వాడాఅయింది. 1958 ఆగస్టు 31 నాటికి 6.97 లక్షల టన్నుల పంచదార ఫ్యాక్టరీలవద్దనిలవ వుంది. ఈ విశేషాలు భారతప్రభుత్వ ఆహార, వ్యవసాయమంత్రిత్వ శాఖ శాలూకు పంచదార, వనస్పతి వ్యవహారాల డైరెక్టరు కార్యాలయం నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

జాతీయ శీలాన్ని పెంపొందించుకోండి

విద్యార్థులకు శ్రీచెరుకు కాంతయ్య విజ్ఞప్తి

వరంగల్, సెప్టెం 17

వరంగల్ మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ చెరుకు కాంతయ్య ఇస్లామియా హైస్కూలు విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ తానుకూడ ఒకప్పుడు ఉపాధ్యాయుడుగా పనిచేసిన ఈసంస్థ స్థాయిని పరిపోషించడానికి నిరంతరకృషి జరగాలని విజ్ఞప్తిచేశారు

విద్యార్థులు ఎక్కువగా ప్రదర్శనలు, ఆందోళనలలో పాల్గొనక జాతీయశీలాన్ని నిర్మించడంలో తోడ్పడాలని ఆయనన్నారు. ఈ సంస్థ మతతత్వానికి దూరంగా ఉందని ఆయన అన్నారు. విద్యార్థులుకూడ మతతత్వ రాజకీయాలను వర్జించి జాతిప్రయోజనాలనే దృష్టిలో ఉంచుకొనిపనిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. షుకూర్ బేగ్ ఎం.ఎల్.ఏ. మార్గదర్శకత్వంలో ఈ పాఠశాల పురోగమించగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

పాఠశాల మేనేజింగ్ బోర్డు అధ్యక్షుడు షుకూర్ బేగ్. కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ కూడ మాట్లాడారు.

విద్యార్థి సంఘ ఉపాధ్యక్షుడు ముర్తుజాహుసేన్ అధ్యక్షత వహించారు. [ఎ-ఎన్-ఎస్]

గ్రంథావలోకనం చేసే యంత్రం

మాస్కో, సెప్టెం 17

వైజ్ఞానిక, సాంకేతిక వివరాలను వెంట వెంటనే వ్యాకరించేందుకు ఒక కొత్తరకం సమాచార యంత్రం సోవియట్ దేశంలో తయారు చేయబడుతున్నది ప్రొఫెసర్ లెవ్‌గుతెన్మచర్ అధ్వర్యంలో యిది రూపొందించబడుతున్నది. ఈ యంత్రం ఒక గంటలోపల నలభై లక్షల పేజీల సారస్వతాన్ని అవలోకిస్తుంది.

వివిధ వైజ్ఞానిక, సాంకేతికవిషయాలకు సంబంధించిన గ్రంథాలు అవలోకనార్థం ఇందులో ఉంచబడుతుంటాయి. ఇతర భాషల్లోఉన్న గ్రంథాలుఎలెక్ట్రానిక్ అనువాదక యంత్రంచేత స్వయంచలనపద్ధతిద్వారా వెంట వెంటనేఅనువాదం చేయబడుతాయి.

సమాచారమంతా లోహఫలకాలై మీద నమోదు అవుతుంది. ఈ విధంగా సమాచారం నమోదు అయిన ఫలకాలను యెన్నివందల సంవత్సరాలైనా భద్రపరచి ఉంచవచ్చును.

ప్రతి సమాచార ఫలకానికి ఒక క్రమసంఖ్య ఇవ్వబడి భద్రపరచబడుతుంది. టెలిఫోన్ సంఖ్యను తిప్పినట్లే ఆ ప్రత్యేక సంఖ్యను తిప్పినట్లయితే మరొక యంత్రసహాయంద్వారా ఆఫలకంలోని సమాచారం వ్యక్తం చేయబడుతుంది

ఈ యంత్రం వివిధ విజ్ఞానశాస్త్ర శాఖలకు సంబంధించిన అనేక సమస్యలకు స్వతంత్రంగా సమాధానాలను చేకూర్చుతుంది.

అతిక్లిష్టమైన భాషావిషయక పరిశోధనలకుగూడా ఈ యంత్రం తోడ్పడుతుంది. —...

ద్విభాషా బొంబాయి రాష్ట్రవిభజన

ప్రజాభిప్రాయంవచ్చేఎన్నికలలో తేలుతుందని కుంజ్రూ

అహ్మదాబాద్, సెప్టెం 17

రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్‌లో సభ్యుడుగా పనిచేసిన డాక్టరుహృదయనాథ్ కుంజ్రూ మొన్న యిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని విడగొట్టాలని ప్రజలు కోరితే తప్పక అలాచేయాలని అన్నారు. ప్రజాభిప్రాయం కాంగ్రెస్ వైపు ఉన్నదో, ప్రతిపక్షం వైపు ఉన్నదో వచ్చే జనరల్ ఎన్నికలే నిర్ణయిస్తాయని ఆయనన్నారు.

రేపే రమ్యమైన విడుదల

ఇంపైన సంగీతమునకు తప్పక చూడండి.

నిరాశ చెందక ... మీ సీట్లను రిజర్వు చేసుకోండి

బిమల్‌రాయ్ ప్రొడక్షన్స్

"మధుమతి"

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, జానీవాకర్, ప్రాణ్, జయంత్, తివారి, తరుణ్ బోస్.

దర్శకత్వం: బిమల్‌రాయ్. సంగీతం: సలీల్ చౌదరి.

లిరిక్స్:- శైలేంద్ర.

ఒకే పర్యాయము:

జమ్ ఖుద్ & ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్.

19, శుక్ర, 20శని, 21 ఆదివారములు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30 గం॥

19 శుక్ర, 20 శని, 21 ఆదివారము 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

22 సోమవారమునుండి ప్రతిరోజు సా॥ 3-15 గం॥ మ్యాటినీ.

2 వారములవరకు స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు లేవు.

ఉచిత ప్రవేశములు 4 వారముల వరకు లేవు.

రేడియో సిలోన్ నుండి ప్రతి ఆదివారము ఉ॥ 10-45 గం॥ మరియు ప్రతి గురువారము రాత్రి 8-0 గం॥ కథ, రికార్డులు వినండి

ఈ చిత్రమును మొదటనే చూడవలసినదిగా కోరుచున్నాము. లేనియెడల మీరు చూడవలసిన విషయమును చూడలేరు.

హెచ్చుతరగతులకు నేటి నుండి అడ్వాన్సు బుకింగ్.

రషీద్ మెహతా అండ్ కంపెని విడుదల.

8 వ విజయవంతమైన వారం

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, గిరిజ. రాజసులోచన.

సాగర్ హైదరాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు

మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్.

(C1MA) రాజశ్రీ పిక్చర్స్.

నేడు మాత్రమే

ఎ. వి. యమ్. వారి * భూకైలాస్ *

తా॥ నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జమున, సరోజ, హెలెన్, కమలాలక్ష్మణ్, గోపీకిషన్.

ప్రభాత్ హైదరాబాద్.

ప్రతిరోజు 2 ఆటలు :— 6–0; 9–30 గం॥

(Bahar)

4 వ మహత్తర వారము

పుష్ప పిక్చర్స్ వారి సాంఘిక చిత్రం

ఘర్ సంసార్

తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్ర కుమార్, కుమ్‌కుమ్, షమ్మి. బేబి దేవికా, జానీవాకర్.

నిర్మాత: ఎ. ఎ. నదియద్‌వాల. దర్శకత్వం: వి. యం. వ్యాస్. సంగీతం: రవి.

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రెండు థియేటరులలోను నేడు సా॥ 3-15 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

(Trupix) విజయ రిలీజ్

నేటి రాత్రి

సరసువారి "భలేరాముడు"

నేటి రాత్రి

ప్యారడైజ్ సికింద్రాబాద్.

[Cima] తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి. (రాజశ్రీ విడుదల)

హెర్క్యులిస్



నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది...

అది జీవిత భాగస్వామి

ఇంటిపట్ల ఒక హెర్క్యులిస్ సైకిల్ ఉంటే, ఆఫీసు-మార్కెట్టు-బడి—ఇవన్నీ సులభంగా అందుబాటులో ఉంటవి. ప్రతి వారికి ఎక్కువ తీరిక కూడ చిక్కుతుంది. నాన్నగారు ఇంటికి త్వరగా వస్తారు. అమ్మకు కావలసిన వస్తువులన్నీ సకాలంలో అందుతాయి. కుటుంబంలో ఎక్కువ సంతుష్టి ఏర్పడుతుంది. జీవితంలో మనిషికి హెర్క్యులిస్ ఉపయోగపడినంతకాలం పనికివచ్చే ఇతర వస్తువులు బహు కొద్దిగా ఉంటవి.

శ్రేష్ఠమైన సైకిళ్ళను తయారుచేయటంలో దాదాపు 50 సంవత్సరాలు గడించిన అనుభవంలో టి. ఐ. సైకిల్స్ వారి ఆధునిక కర్మాగారంలో హెర్క్యులిస్ దృఢంగాను, నిర్దుష్టంగాను తయారుచేయబడింది. అది అందంగా ఉంటుంది. ఏమాత్రం శ్రమ లేకుండా సాఫీగా నడుస్తుంది. అందువల్ల ఈ రోజుల్లో ఘీరు కొనగల సైకిళ్ళలో హెర్క్యులిస్ ప్రశస్తమైనది.

మీ సైకిల్ మీకు పెట్టుబడి

హెర్క్యులిస్

మీ డబ్బుకు ఉత్తమమైన ప్రతిఫలం

తయారీ: టి. ఐ. సైకిల్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు

TIC 3?B

ఉన్నతస్థాయిని నిర్మాణము

బాంబె ఫిలిమ్స్ వారి

'యహూది'

తా॥ సొహ్రాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి నిగార్, నజీర్ హుసేన్, అన్వర్, కక్కు, కమలాలక్ష్మణ్

నిర్మాత: సావక్ బి. వాచ.
దర్శకత్వం: బిమల్ రాయ్.
సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్ హైదరాబాద్. చిత్రా సికింద్రాబాద్.

(శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)
(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

ఆదర్శలోక్ సమర్పించు

"తీర్థయాత్ర"

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)



తా॥ మహీపాల్, జైమాల, హీరాలాల్.

(ఇండియాలోని 300 పుణ్యస్థలాలు గేవాకలర్‌లో చూపబడును)

ప్యాలెస్ & కమల్

హైద్రాబాద్. హైదాబాద్.

నేడు ఆటలు: 8-30, 6-30, 9-30 గం॥
నేడు ఆటలు: 6-30, 9-30 గం॥

(Trupix) (ప్రి కాష్ పిక్చర్స్ విడుదల)

నేడు మాత్రమే.

ఎ. వి. ఎమ్. వారి

* భాభి *

అలంకార్ సికింద్రాబాదు.

(Bahar)

రేపు సెప్టెంబర్ 19 నుండి ప్రారంభం

ప్రజల కోరికపై మరొక సారి ప్రదర్శన.

పక్షిరాజా వారి

అగ్గి రాముడు

తా॥ విన్. టి. రామారావు, గుమ్మడి, వప్పారా,

ప్రభాత్ - హైదరాబాద్.

రోజూ మధ్యాహ్నం 2-30, 6-30, 9-30 గం॥

(BAHAR)

వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెట్టుబడి

అత్యవసరమని కామన్వెల్తు ఆర్థిక, వాణిజ్య సమావేశంలో శ్రీ మురార్జీదేశాయ్

మాంట్రియల్, సెప్టెం 17

భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న కామన్వెల్తు ఆర్థిక వాణిజ్య మహాసభలో ప్రసంగిస్తూ అభివృద్ధి చెందని దేశాల అభివృద్ధికి పెట్టుబడి చాల అవసరమని అన్నట్లు తెలుస్తున్నది

స్వదేశాలలో కొంత పొదుపుచేసి అయినా అభివృద్ధి చెందని దేశాలకు ఆర్థిక సహాయాన్ని హెచ్చించవలసిందిగా ఆయన పారిశ్రామిక దేశాల్ని కోరారు వెనుకబడిన దేశాల పెట్టుబడి అవసరాల్ని తీర్చడం అత్యవసరమని ఆయనన్నారు. ఆ దేశాలకు నిపుణుల్ని పంపాలని కూడ శ్రీ దేశాయ్ పారిశ్రామిక దేశాల్ని కోరారు.

అధ్యక్షత వహించిన కెనడా ఆర్థిక మంత్రి డొనాల్డు ఫ్లెమింగ్ ఈ సమావేశం స్నేహపూర్వకవాతావరణంలో జరిగిందనీ, సానుభూతితో ఒకరి అభిప్రాయాల్ని ఒకరు అవగాహన చేసుకొన్నారనీ అన్నారు. పౌండ్ స్టెర్లింగ్ మారకం అవసరమని ఆయనన్నారు.

నిన్న ఉదయం యింకా న్యూజిలాండ్, రొడీషియా, దక్షిణాఫ్రికా, మలయా, పాకిస్తాన్, సిలోన్, ఘానా ప్రతినిధులు ప్రసంగించారు.

కామన్వెల్తు ఆర్థిక వ్యవస్థ విస్తరణ ముడి సరకుల ధరల్ని స్థిరీకరింపజేయడానికి తగు చర్యలు, ప్రస్తుతం అభివృద్ధి చెందని దేశాల అభివృద్ధికి లభ్యమయ్యే పెట్టుబడిని సమీకరించడం మున్నగు అంశాలపై వారు చర్చలు జరిపారు.

ప్రపంచ వ్యాపారంలోని మార్పులలో కామన్వెల్తు దేశాల ప్రాధాన్యమును గురించి కూడ నిన్నటి సమావేశం ప్రధానంగా చర్చించినది

మొదటిరోజు ప్రసంగం

భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ మొన్న ఇక్కడ ప్రారంభమైన కామన్వెల్తు ఆర్థిక వ్యాపార మహాసభలో ప్రసంగిస్తూ కామన్వెల్తు దేశాలలో అభివృద్ధిచెందని దేశాల ఆర్థికాభివృద్ధియే ప్రస్తుత సమావేశం చర్చించవలసిన ముఖ్య సమస్యఅని భారతదేశ అభిప్రాయమన్నారు.

"ఆర్థికాభివృద్ధియే ముఖ్య సమస్యగా మేముభావిస్తాం. కామన్వెల్తులోని కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన దేశాల ప్రజలజీవన స్థాయినికూడ పెంపొందించాలి. వారి ఆర్థిక పరిస్థితిని బాగుపర్చడం చాల అవసరం. నేటి ముఖ్య అంతర్జాతీయ సమస్యలలో యిదికూడ ఒకటి" అనిఆయనన్నారు.

బ్రిటిష్ ఆర్థిక మంత్రి డా॥ హీట్‌కోట్ ప్రసంగిస్తూ ఆర్థికాభ్యున్నతిపై పరిశీలనను పెంపొందించడమే ఈసమావేశ ఆశయమన్నారు.

ఒకరికొకరు సహకరించి సహాయపడాలని ఆ విధంగా మన ఆర్థిక సమస్యల్ని పరిష్కరించుకోవాలనీ ఆయనన్నారు.

ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియాప్రతినిధులు ముడిసరకుల ధరల్ని స్థిరీకరించవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారు.

మలయా ఆర్థిక మంత్రి సర్ హెచ్‌నీపీ అంతర్గత ఆదాయస్థిరీకరణ, ఎగుమతులు తమ దేశానికి అవసరమన్నారు.

న్యూజీలాండ్ ప్రతినిధివర్గం నాయకుడు నోర్డుమెయర్ నిరుద్యోగాన్ని నిర్మూలించి ప్రపంచ సౌభాగ్యానికి కృషిచేయడానికి సమావేశం మార్గాల్ని అన్వేషించాలన్నారు.

కెనడా ఆర్థిక మంత్రి డొనాల్డు ఫ్లెమింగ్ అధ్యక్షత వహించిన బహిరంగ సమావేశం ముగిసిన తరువాత మిగిలిన రహస్య సమావేశాలు ప్రారంభమైనవి.

నల్లగొండ కాలేజీలో ప్లానింగ్ సదస్సు

పంచవర్ష ప్రణాళికపై చర్చ

నల్లగొండ, సెప్టెంబర్ 17

నల్లగొండ నాగార్జున కళాశాలలో జిల్లాలో తొలిసారిగా "ప్లానింగ్ సదస్సు" జరిగింది. జిల్లా ప్లానింగ్ కమిటీసభ్యుడు, న్యాయవాది అయిన శ్రీ పి. వి. రంగారావు సదస్సును ప్రారంభించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక దాని ఆశయాలను గురించి చర్చ జరిగింది.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ బి. మాధవరెడ్డి సభికులకు స్వాగతము చెబుతూ కళాశాల 'ప్లానింగ్ సదస్సు' ఆశయాల్ని వివరించారు.

శ్రీ జి. ఎస్. రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు జాతి నిర్మాతలు గనుక పంచవర్ష ప్రణాళిక దాని ఆశయాల్ని గురించి బాగా తెలుసుకొని ఉండాలన్నారు. గ్రామాలలో మిక్కుటంగా సహజ సంపదలున్నా, వాటిని సద్వినియోగం చేయడం లేదన్నారు. దేశములో ఆర్థిక ప్రణాళికలేనైనా గ్రామస్థాయినుండి ప్రారంభం కావాలని ఆయనన్నారు. పొదుపుచేసి స్మాల్ సేవింగ్స్‌కు తోడ్పడవలసిందిగా ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ పి. వి. రంగారావు సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రజలు ప్రణాళికను అర్థం చేసుకొనేటట్లు చేయడం విద్యార్థుల కర్తవ్యమన్నారు.

బేసిక్ శిక్షణ పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీ ఎన్ ఎస్. శాస్త్రి ప్రజలు జాతీయభావంతో పనిచేస్తేనే ప్రణాళిక విజయవంతం అవుతుందన్నారు.

లెక్చరర్ శ్రీ పూర్ణచంద్రరావు అదనపు పన్నులద్వారా ప్రజలనుండి వసూలు చేయబడిన మొత్తం దేశ ఆర్థికాభ్యున్నతికి ఖర్చు చేయబడుతుందన్నారు.

విద్యార్థి ప్రతినిధి శ్రీనివాసరెడ్డి కూడ మాట్లాడాడు.

ప్లానింగ్ సదస్సు నిర్వహణకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షుడుగా శ్రీయుతులు నరసింహారావు (లెక్చరర్) పూర్ణచంద్రరావు శ్రీనివాసరావు సభ్యులుగా ఒకకమిటీ ఏర్పాటుచేయబడింది.

లెక్చరర్ శ్రీ వెంకటరామయ్య వందనసమర్పణం గావించారు.

ఆంధ్ర-తెలంగాణ విభేదాలు విస్మరించి రాష్ట్ర అభ్యున్నతికి కృషిచేయండి

ముఖ్యమంత్రి ఉద్బోధ

వరంగల్, సెప్టెం 17

ఇటీవల వరంగల్ జిల్లా మండల కాంగ్రెస్ కన్వెన్షన్‌లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, ఆంధ్రతెలంగాణ విభేదాలను మరచి రాష్ట్ర అభివృద్ధికై కృషి చేయవలసినదిగా కాంగ్రెసు కార్యకర్తలను ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశము వరంగల్‌లో ఈ మధ్య జరిగింది. ఈసందర్భంలో ఏర్పాటు చేయబడిన వరంగల్ జిల్లా మండల కాంగ్రెసు కన్వెన్షన్ వరంగల్‌లోని శ్రీ అకారపు నర్సింగరావుగారి దేవాలయంలో జరిగినది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, పి-సి-సి- అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీకళా వెంకట్రావు, పి-సి-సి- ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి, కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు, శ్రీ నూకల నరోత్తమరెడ్డి ఎమ్. పి. డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండాలక్ష్మణ్, పి- సి- సి- ఉపాధ్యక్షులు శ్రీ పి-వి- నరసింహారావు, శ్రీకిష్టాపాటి బ్రహ్మయ్యగారలు పాల్గొన్నారు

వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యన్- యతిరాజరావుగారు సమావేశమునకు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుచు వరంగల్‌లో ఇంజనీరింగ్ కళాశాల మరియు మెడికల్ కళాశాల త్వరలోనే స్థాపించబడగలవని తెలిపిరి. పి-సి-సి- అధ్యక్షులవారు కార్యకర్తలను ఉద్బోధించుచు ఢిల్లీలో జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శుల సమావేశములో జరిగిన నిర్ణయాలను వివరించిరి. గాంధీజయంతి 2వ అక్టోబరునుండి మండలములో పదయాత్ర చేయవలసిన అవశ్యకతను పేర్కొనిరి. రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు భూ సంస్కరణలను గురించి విపులముగా కార్యకర్తలకు తెలిపిరి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, జిల్లాకలెక్టరు మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యన్. యతిరాజరావుగారలు వెంటరాగా స్థానిక మహాత్మా గాంధి హాస్పిటలును సందర్శించి హాస్పిటలులో జరిగిన మెడికల్ కాలేజీ కమిటీ సమావేశములో పాల్గొనిరి. కాలేజీ కమిటీ కార్యదర్శి శ్రీ యన్. యతిరాజరావుగారు ఈ 6 నెలలనుండి జరిగిన కృషిని వివరించారు. ముఖ్యమంత్రిగారు తగురీతిగా సమాధానమిచ్చి కాలేజీ భవనము నిర్మించే స్థలాన్ని పరిశీలించారు.

పి-సి-సి- కార్యవర్గ సమావేశము ఆజంజాహిమిల్స్ గెస్టుహౌజులో జరిగినది. పైన ఉదాహరింపబడిన మంత్రులు మరియునాయకులేకాకమంత్రులు: శ్రీ- వి- నరసింగరావు, బ్రహ్మానంద రెడ్డి, శ్రీ పట్టాభిరామారావు, కొండా వెంకటరంగారెడ్డి మరియు శాసన సభ్యులు ఎ. సి. సుబ్బారెడ్డిగారలు పాల్గొన్నారు. మండల కాంగ్రెసు కన్వెన్షన్ జిల్లాఅధ్యక్షులు శ్రీయన్. యతిరాజరావుగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ ఎ-సి- సుబ్బారెడ్డి, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ పాగా పుల్లారెడ్డి, శ్రీఎన్. రామచంద్రారెడ్డిగారలు మాట్లాడినారు.

గ్రామీణ ప్రజల సేవ చేయాలి

వైద్య విద్యార్థులకు ఆర్థికమంత్రి సలహా

హైద్రాబాదు, సెప్టెం 17

సరిపోనివేతనాలు కలవారి పరిస్థితుల్ని బాగుచేయడానికి ప్రభుత్వము శక్తివంచన లేకుండా కృషి చేయగలదని రాష్ట్ర పే కమిటి అధ్యక్షుడు ఆర్థిక మంత్రిఅయిన కాసు బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు వెలకు రు. 250 లోపు వేతనంగల డాక్టర్‌ల వేతనాల సవరించడానికి గూడా ప్రభుత్వము ప్రయత్నించగలదని వీరుసూచించారు

ఉస్మానియా మెడికల్ కాలేజి విద్యార్థుల సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ వైద్యశాస్త్రాన్ని అభ్యసించిన తర్వాత ఈవిద్యార్థులుగ్రామాలకు వెళ్ళి సేవ చేయాలని అన్నారు వైద్యకళాశాలల్లోని ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం రు. 12 వేల నుండి రు. 15 వేల వరకు ఖర్చుచేస్తున్నది ఇదంతా గ్రామీణ ప్రజలు పన్నులద్వారా చెల్లించేడబ్బేను. వైద్యకళాశాలలనుండి బయటికి వచ్చినతర్వాత మీరు గ్రామాలకు వెళ్ళక పట్టణాలకు అంటిపెట్టుకొనిఉండటం భావ్యంకాదు అనిసలహా ఇచ్చారు ఆర్థిక మంత్రి.

హైద్రాబాద్, సెప్టెం 17

గోవధ నిషేధాన్ని కోరుతూ స్వామి రామచంద్రవీర్ నిరశనదీక్షను ప్రారంభించి నేటికి 27 రోజులు వీరు 18 పౌండ్లబరువును కోల్పోయినారు.

పరిశ్రమల మేనేజిమెంటులో కార్మికులకు భాగం

హిందూస్థాన్ యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీ ఒప్పందం

బెంగుళూరు, సెప్టెం 17

ప్రభుత్వ యాజమాన్యం క్రిందగల హిందూస్థాన్ యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీ పాలకశాఖ, దాని ఉద్యోగుల సంఘమూ ఒక సంయుక్త పాలక మండలిని నెలకొల్పడానికి ఒక ఒప్పందంమీద సంతకాలు చేసుకున్నాయి. ఫ్యాక్టరీతరపున మేనేజింగు డైరెక్టర్ శ్రీ యం. కె. మారుల్లా, ఉద్యోగుల సంఘం తరపున అధ్యక్షుడు శ్రీ యం. యన్. కృష్ణన్ సంతకాలు చేశారు.

ఈ సంయుక్త పాలక మండలిని క్రిందటి జూన్ నెలలో కేంద్ర పరిశ్రమల మంత్రి, శ్రీ మానుభాయ్ పాలాంధనప్రాయంగా ప్రారంభం చేశారు. పాలక వ్యవహారాలలో కార్మికులకు భాగస్వామ్యాన్ని యిలోధికంగా కల్పించడానికి యీ సంయుక్తమండలి ఏర్పాటయింది యీ మండలిలో కంపెనీ ప్రతినిధులు అయిదుగురూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అయిదుగురూ ఉంటారు.

ఉద్యోగులపనికీ, జీవితానికీ సంబంధించిన స్థితిగతులను బాగుపరచడం, ఉత్పత్తి శక్తిని పెంపొందించడం, ఉత్పత్తుల విషయంలో ఉద్యోగుల సూచనలను ప్రోత్సహించడం, కార్మిక శాసనాలు, నిబంధనలు, ఉత్తర్వుల అమలు విషయంలో కంపెనీకి సహాయపడడం మొదలయినవాటిని గురించి యీ సంయుక్తమండలి కృషిచేస్తుంది. తద్వారా కంపెనీ నిర్వహణలో తాము భాగస్వాములమన్న సంతృప్తి కార్మికులకు యేర్పడుతుంది.

కంపెనీ ఉత్పత్తుల నిర్వహణ, కొత్త ఉత్పత్తి విధానాల అమలు, కంపెనీ కార్యకలాపాల తగ్గింపు, నిలిపివేత మొదలయిన అన్ని విషయాలలోను కంపెనీవారు యీ సంయుక్త మండలిని సంప్రతిస్తారు.

సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ భద్రతాచర్యలపై అజ్మాయిషీ, వృత్తి శిక్షణ, ఉమేజువారీ శిక్షణ పథకాల అమలు, పనిగంటలు, సెలవులు, ఉత్తమమైన సూచనలుచేసిన వారికిచ్చే బహుమతుల ప్రదానం యివిగూడా యీ మండలి బాధ్యతలలో మరికొన్ని.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో పాలక వ్యవహారాలలో కార్మికులకు భాగస్వామ్యాన్ని కల్పించడానికి ప్రయోగాత్మక చర్యగా యీ ఫ్యాక్టరీని భారతప్రభుత్వం ఎంచుకున్నారు.

....—

విద్యాసంస్కరణలు

సోవియట్ విద్యావేత్త అభిప్రాయం

మాస్కో, సెప్టెం 17

సోవియట్ దేశ ప్రముఖ విద్యావేత్త ఇవాన్ కైరోవ్ సోవియట్ దేశ విద్యారంగంలో త్వరలో ప్రవేశపెట్టబడనున్న సంస్కరణలకు సంబంధించిన కొన్ని అంశాలను గూంచి "ప్రవ్దా" పత్రికలో వ్రాసారు.

విద్యాబోధనను ఉత్పత్తి రంగానికి సన్నిహితంగా తీసుకొని వచ్చేట్లుగా యీ విద్యాసంస్కరణలు ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. సామాన్యశాస్త్రంలోనూ సాంకేతిక శాస్త్రంలోనూ ప్రాథమిక విజ్ఞానాన్ని పొందిన 15, 16 సంవత్సరాల వయస్సువచ్చిన బాలబాలికలకు పైనచెప్పిన విధంగా విద్యాబోధన చేయబడాలని కైరోవ్ వ్రాశారు. సెకెండరీవిద్య రెండు దశలుగా విభజింపబడాలన్నారు. 7నుండి 15, 16 సంవత్సరాల బాలబాలికలకు మొదటిదశ విద్యా, ఆ పైవారికి రెండవదశ విద్యాఉద్దేశింపబడాలని వివరించారు.

రెండవదశ సెకెండరీవిద్య యువక కార్మిక, కర్షక పాఠశాలల రూపంలోనూ పారిశ్రామిక వ్యవసాయక నిపుణుల పాఠశాలల రూపంలోనూ ఉంటుంది. జాతీయార్థిక రంగానికి ప్రవీణులను తయారు చేయడం విషయంలో రెండవదశ సెకెండరీవిద్యప్రముఖ పాత్రను వహించేట్లుగా ఉండాలని కైరోవ్ అభిప్రాయపడ్డారు.

ఈ విధంగా విద్యావిధానం పునర్వ్యవస్థీకరింపబడినట్లయితే ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల శిక్షణయొక్క ప్రమాణాలు బాగా పెంపొందగలవని ఆయన అన్నారు. (టాస్)

న్యూసైన్సు కళాశాల విద్యార్థి సంఘం

హైదరాబాద్, సెప్టెం 17

డా॥ దివాకర్ల వెంకటావధానిన్యూసైన్సు కళాశాల తెలుగు విద్యార్థి సంఘం, లలితకళల సంఘానికి సెప్టెంబర్ 12 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. శ్రీ మాధవశర్మఅధ్యక్షత వహించారు. డా॥ వెంకటావధాని కవిత్రయాన్ని గురించి ప్రసంగించారు. విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ దయానంద్ వందన సమర్పణం చేశారు. విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ జి. రామకృష్ణ అతిథులకు స్వాగతం చెప్పారు.

రేడియో

హైదరాబాద్ - ఎ

శుక్రవారం, సెప్టెంబర్ 19

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 కర్ణాటక గాత్ర సంగీతము, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 కార్యక్రమ వివరణ (ఉర్దూ), భవానీసింగ్ బృందము: భజన్ (ఎ-భ), 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 గీత్, భజన్ (భ) 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-45 విరామ సంగీతము (భ), 1-50 తె-వా, 2-00 సితార్ [భ], 2-10 ఉ-వా, 2-20 ఉన్నతపాఠశాల విద్యార్థులకు, 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే), 3-30 సారంగి: నిలయ విద్వాంసుడు, 3-45 పాఠశాలలకు (ఉర్దూ), 4-15 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 టి. బృంద, టి. ముక్త, టి. అభిరామసుందరి: వయొలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం (మద్రాస్‌నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 లలిత సంగీతము: కె. ఎస్. వీరరాఘవన్ (విజయవాడనుండి రిలే), 9-50 గాంధీచర్చ, 10-00 ఆంథొనీ మాత్యూస్; వయొలిన్, 10-30 వాతావరణ సూచన.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైద్రాబాదు- ఎ వలె, 8-15 దేవకోట్టయ్ నారాయణ అయ్యంగార్ (భ), 8-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు-ఎ వలె 1-00 వి. ఎస్. లక్ష్మీనారాయణ్, 1-30 ఎస్. సి. వసంత కోకిలం (భ), 1-50 హైద్రాబాద్ - ఎ వలె, 2-10 వేణువు (భ), 2-20 హైదరాబాద్ ఎ వలె. 2-45 గానమంజరి (భ), 4-15 వాతావరణ సూచన.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వలె 9-15 వీణ: నిలయ విద్వాంసుడు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 మధుర మణిఅయ్యర్ (ఎ-భ) 10-30 వాతావరణ సూచన.

విజయవాడ

357.1 మీటర్లు 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 వి. సీతామహాలక్ష్మి: వయొలిన్, 7-10 గాంధీచర్చ-భజనావళి, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమ్ సంగీత్ (ఎ.భ), 1-30 వాద్యసంగీత్ (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వేణువు: నిలయ విద్వాంసుడు, 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైద్రాబాదునుండి రిలే) 2-50 వేణువు: నిలయ విద్వాంసుడు, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 3-30 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 టి. బృంద, టి. ముక్త, టి. అభిరామసుందరి: వయొలిన్ కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం (మద్రాసునుండి రిలే 9-00 ఆం-వా, 9-15 శాచయసేనాని నాటక రచన: రావి సత్యనారాయణ, 9-30 లలిత సంగీతము: కె. ఎస్. వీరరాఘవన్, 9-50 వి సీతామహాలక్ష్మి: వయొలిన్, 10-30 వాతావరణ సూచన.

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ హైకోర్టు జుడికేచర్ లో
(ఆర్డినరీ ఒరిజనల్ సివిల్ జూరిస్డిక్షన్)
ఒ. పి. నెం. 1[illegible] Of 1958

ట్రేడ్ మార్కు చట్టమునయమున

మీర్ మహ్మదలీ తదితరులపేరున ఉరుసు- బహోర్ నెం 143242 రిజిష్టరు ట్రేడ్ మార్కు విషయములో మీర్ బసిత్ అలి వల్దు మీర్ మహమ్మదలీ వాది.

వెర్సస్

1. రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడ్ మార్కు, బొంబాయి.
2. రఫీఖున్నీసా బేగం.
3. జహరాబేగం ప్రతివాదులు.

28-4-1958 తేదీన దరఖాస్తుదారునిచే సమర్పించబడిన ట్రేడ్ మార్కు నెం. 143242 ను ఉపసంహరించుకొనుట లేక రద్దు చేసుకొనుటకుగాను రిజిస్ట్రార్ వారికి తెలుపుటకు రిజిస్ట్రార్ ట్రేడ్ మార్కు, బొంబాయి వారికి ఇండియన్ ట్రేడ్ మార్కు చట్టము 87.88 మరియు 46 సెక్షనుల ప్రకారము పిటీషను జారీచేయబడినది. పైన పేర్కొనబడిన దరఖాస్తు 29-4-1958 తేదీన వెకేషన్ జడ్జి వారిముందు ఉంచబడినది. అట్టి దానిని జడ్జిగారు విని ఉత్తరువులు జారీచేయుటకు అనుమతించియున్నారు.

కావున పై పిటీషనును అనుకూలించుట లేక ప్రతికూలించుటకు యెవరయిన ఇష్టపడేయెడల అట్టివారు పిటీషను విమర్శించు సమయమున వ్యక్తిగతముగా కాని లేక అడ్వకేట్ ద్వారాగాని హాజరుకావలెను. అట్టి వారు మామూలు చార్జీలు చెల్లించేయెడల దిగువవారినుండి పిటీషనుకాపీ పొందవచ్చును.

(రషీద్ సిద్దీక్ హుసేన్)
అడ్వకేట్, ఫాసిత్‌జంగ్ లేన్,
మోజంజాహిమార్కెట్, హైద్రాబాద్-1.

గమనిక :- పై పిటీషను విచారణ తేదీన హాజరుకాదలచిన వ్యక్తులు తమకుగల అభ్యంతరములను అడ్వకేట్ ద్వారా పిటీషనరుకు వ్యక్తిగతముగా కాని లేక రిజిష్టరుపోస్టుద్వారాగాని వాయిదా తేదీలోపు అందజేయవలెను. వ్యక్తి లేక వ్యక్తులు, పేరు, అడ్రసు మరియు కంపెనీ అయినట్లయితే కంపెనీ పేరు మరియు అడ్రసు అట్టిది కంపెనీచే అధికారముపొందిన యే వ్యక్తిఅయిన సంతకము చేయబడి యుండవలెనను హామీములు ఆక్షేపణ పత్రములో పేర్కొనవలెను.

సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్.

టెండరు నోటీసు

దిగువ చూపబడిన పనికిగాను సీల్డు టెండర్లు 1958 అక్టోబర్ 23 తేదీ మధ్యాహ్నం 12-0 గం॥ వరకు దిగువ నారికి అందజేయవలెను. టెండర్లు 1958 అక్టోబర్ 25 తేదీ సా॥ 5-0 గం॥ తెరువబడును.

వివరములు	అంచనా మొత్తం	డిపాజిట్ పైకము అంచనా మొత్తములో 1 శాతము
బెల్లంపల్లి రైల్వే స్టేషను నుండి మండమరి ప్రదేశము వరకు (తాండూర్ కాలనీస్) రైల్వేసైడింగ్ నిర్మాణపు భూమి పని.	రు. 1,85,000.	రు. 1,850.

కోరబడిన డిపాజిట్ పైకము నగదు లేక గవర్నమెంట్ సెక్యూరిటీలలో పే మాస్టర్, సింగరేణి కాలరీస్, కంపెని లిమిటెడ్, కొత్తగూడెం లేక ఏజంటు, తాండూరు కాలరీస్, బెల్లంపల్లి లేక సెక్రెటరీలకార్యాలయం హైద్రాబాదు నందు చెల్లించి రసీదు పొంది అట్టి రసీదు టెండరు తెంట జత పరచవలెను. లేని యెడల టెండరు అంగీకరించబడదు.

విజయము పొందిన టెండరుదారులు, అగ్రిమెంటుబాండుపై సంతకము చేయు సమయములో పని అంచనా మొత్తము మీద 1 శాతము అదనముగా కోరబడిన పైకము డిపాజిట్ చెల్లించవలెను.

టెండరు ఫారము, ప్లాన్ మరియు స్పెసిఫికేషను, పరిమాణములు షెడ్యూలు మున్నగునవి సెట్టుకు రు. 5/- చెల్లించిన పే మాస్టర్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, కొత్తగూడెం లేక ఏజంటు తాండూర్ కాలరీస్ బెల్లంపల్లి లేక సెక్రెటరీల ఆఫీసు హైద్రాబాదు వారి నుండి పొందవచ్చును,

ఏ కారణములు చూపక ఏటెండరుగాని, అన్ని టెండర్లు గాని, నిరాకరించుటకు జనరల్ మేనేజర్ హక్కు గలిగి యున్నారు.

ఎస్. కె. నార్‌గుండ్‌కర్.
జనరల్ మేనేజర్
ది సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ (P. O)
ఆంధ్ర ప్రదేశ్.

VARMA PHARMACY PRIVATE Ltd.,
POONA - 2.

డెఖ్ జాల్

ఇది నల్లులకు శ్రేష్టమైన మందు. ఇది ఇండ్లయందు తప్పనిసరిగా యుండవలసిన ఔషధరాజము. నల్లులను నాశనము చేయును. ఒకసారి దీనిని వాడిన దీని ప్రయోజనము మీకే తెలియును.

ప్రతిచోట అమ్మబడును.

చిట్ టెండర్ నోటీస్

పబ్లిక్ వర్క్సు శాఖ - ఆంధ్ర ప్రదేశ్

దిగువ నుదాహరించిన పనులకు సీలువేసిన టెండర్లు విజయనాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో 17-10-58 తేదీ సాయంత్రము గం॥ 4-00 ల వరకూ తీసుకొనబడును. అవసరమైన వివరములను సూపరింటెండింగు యింజనీరు వారికి దరఖాస్తు చేసి తెలుసుకొనవచ్చును టెండరు పత్రములు, దరఖాస్తుకు ఆఖరు తేదీ 12-10-58

పనిపేరు	కంటార్టు వివరములు	టెండరు షెడ్యూల్సు ఖరీదు	ప్రథమ ధరావత్తు	అదనపు ధరావత్తు
1. బాపట్ల చందోలు రోడ్డులో తుంగభద్రి మురుగు కాల్వ మీద- బుద్దం స్ట్రైల్ కట్- 25/4+880 మైలులో రోడ్డు బ్రిడ్జి నిర్మించుట.	యల్. యస్.	రూ. 10-20	4,000	4,000.
2. బుద్దం స్ట్రైల్ కట్‌ను మై 24/7 నుంచి మై 25/4+880 వరకూ త్రవ్వుట.	కె 2	రూ. 5-10	2,000	——
3. డిటో డిటో మై 25/4+880 నుంచి 26/2+880 వరకూ త్రవ్వుట పాత మైలేజి 26/3	కె 2	రూ. 5-10	2,200	——

(సం) సి. కృష్ణారెడ్డి
సూపరింటెండింగు యింజనీరు
విజయవాడ సర్కిల్.

Edited Printed and Published by N. Narotham Reddy MA for the Golkonda Publication Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P.)